




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 16 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 141 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 16 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 141 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్



# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన






- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఆగస్ట్15:**
సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్రం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్య్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను

## రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం


**మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన**
**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం**
**యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన**
**దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు**
**ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,ఆగస్ట్15: రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది.

79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు.

ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్య్రం వచ్చిందన్నారు.



## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

**హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర**
**పెట్టుబడుల కోసం తిరుగుతూ..**
**సొంతవారిని వదులుకుంటామా**
**క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్**




**హైదరాబాద్,ఆగస్ట్15:**
ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం.

## హామీల అమలుతో పాటు సంక్షేమం

**ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం**
**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ**
**సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం**



సిద్ధిపేట,ఆగస్ట్15: ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు

మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీపీ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేధించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

## రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు

ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు.

స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జిస్టీలో మార్పులు తెస్తామని అన్నారు.

' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

## హామీల అమలుతో పాటు సంక్షేమం

ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర పక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకంటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు

యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ- ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సఖి కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ పేదకరిక నిర్మూలన ద్వారా సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మండట కేంద్రాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత, 5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామని, గ్రామాల్లో ఎవెన్యూ ఎ÷-లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు- చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## నీటి వాటాల విషయంలో రాజీలేదు

### కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
### హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
### కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
### గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం

హైదరాబాద్,ఆగస్ట్15:

కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు.


పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

హైదరాబాద్,ఆగస్ట్15: దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్యం÷-ర రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్యం÷-ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్య్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 15(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శి మరియు కార్యదర్శులు పూర్తి కమిటీని నియమించుకోవడం జరిగింది ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పని సుదర్శన్ ముదిరాజును నియమించుకున్న సంగతి తెలిసిందే ఈ తరుణంలో పూర్తి కమిటీని 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ముదిరాజ్ మరియు గౌరవాధ్యక్షులు శ్రీరాముల కొమురయ్య అధ్యక్షతతో మిగతా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది

ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శుక్రవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నియమితులైన సుదర్శన్ ముదిరాజ్ అక్షరం పత్రిక. గౌరవాధ్యక్షులు శ్రీరాముల కొమురయ్య యూట్యూబ్ ఛానల్

ఉపాధ్యక్షులుగా చెరుకు శంకర్, వార్తాపత్రిక షబీర్ పి సి డబ్ల్యూ యూట్యూబ్ ఛానల్ , ప్రధాన కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి. మనం పత్రిక , కార్యదర్శి అంబాల కుమార్ ప్రజా కలం , రావుల రాజు, దిశా పత్రిక కోశాధికారి బండారి వినోద్ యూట్యూబ్ ఛానల్ , సహాయ కార్యదర్శి తోటపల్లి మహేష్ తెలంగాణ పత్రిక , బ్రహ్మాండ్లపల్లి చారి ఫోర్ తెలంగాణ పత్రిక , తోకలు మహేందర్, ఆకాంక్ష పత్రిక సల్వాల ప్రశాంత్ వే టు న్యూస్ , రాచర్ల తిరుపతి, ఆర్ టి ఐ యూట్యూబ్ మరియు పత్రిక పరిపాటి దేవేందర్ రెడ్డి, ఆదాబ్ హైదరాబాద్ పత్రిక గోవిందుల రామస్వామి, వే టు న్యూస్ ఉప్పల శ్రీనివాస్, ది క్రైమ్ న్యూస్ ఇరుకుల్ల వీరేశం ప్రజా గొంతుక , కార్యవర్గ సభ్యులు నల్లగొని వెంకటేష్, నేటి ధాత్రి వంగ మహేష్, టీమిండియా తాళ్ళపల్లి రాజేందర్ ఏ వన్ న్యూస్ న్యూస్ , క్యాతం రమేష్, తేజ పత్రిక బండారి రాజు కుమార్, తెలంగాణ కిరణాలు రాపోలు రాజు సిక్స్ వి న్యూస్ ఛానల్ , కాల్వల సంజీవ్ తెలంగాణ గళం పత్రిక తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరం తోడ్పడతామని అవినీతిపై అలుపెరుగని పోరాటం చేసి నిజాలు నిర్భయంగా ప్రజలకు తెలియజేసే విధంగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు

# రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు జెండా ఆవిష్కరించిన ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /15 ఆగస్టు / అక్షరం న్యూస్:**

రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానీయులు త్యాగ ఫలితంగా ఈరోజు మనం స్వాతంత్రం సాధించుకోవడం జరిగిందని. భారతదేశమంతటా ఒక గొప్ప పండగలగా కుల మాతలకు పార్టీలకతీతంగా ఈ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయులను గుర్తించుకొని ఈ యొక్క జెండా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. అందరు కూడా ఆ మహనీయులు చూపిన మార్గంలోనే సత్ప్రవర్తనతో న్యాయమైన మార్గంలో జీవితంలో ముందుకు పోవాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ సందర్భంగా రామవరం కాంగ్రెస్ కమిటీ వారు నూతనంగా కొత్తగూడెం ఏరియా వెంకటేష్ గని ప్రాజెక్ట్ సెక్రటరీగా ఎన్నికైన జెట్టి మోహన్ కు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు హర్సింగ్ జానీ పాషా హుస్సేన్ భాయ్ బాబురావుమల్లారపు కొమరయ్య,నారాయణ పురుషోత్తం పేంటీ రెడ్డి శ్రీనివాస్ లాల్ మొహమ్మద్ నాగేశ్వరరావు నజీర్ రాజ్ ,గౌస్ ,కుమార్ ,రాజేశ్వర్ రావు,సకినాల సమ్మయ్య,పోషం శ్రీనివాస్ బబ్బులు ,పవన్,ఈశ్వర్,నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు



# అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి



**దశాబ్దాలు గడుస్తున్నా పేదల దరిచేరని స్వతంత్ర ఫలాలు**

**ఆర్థిక వ్యత్యాసాలు, మతోన్మాదం దేశపురోగమనానికి విఘాతం**

**ఇండిపెండెన్స్ వేడుకల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 ఆగస్ట్ / అక్షరం న్యూస్ :**

దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, ఈ పరిస్థితు అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని సిపిఐ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సెయింట్ మేరీస్ పాఠశాల, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతీ కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటో స్టాండులు, హమాలి కార్మికుల అడ్డాలు, చిరువ్యాపారులు కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ పరిపాలకుల నుంచి దేశానికి విముక్తి లభించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు పేదల దరిచేరలేదన్నారు. దేశం అభివృద్ధిచెందుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు ప్రజలవైపు విస్తరించడం లేదని, తొంబై శాతం దేశ సంపద పదిమంది బడాసురుల చేతిలో మగ్గుతుండగా కేవలం పది శాతం సంపద 90శాతం ఉన్న ప్రజల చేతిలో ఉందని అన్నారు. మతం పేరుతో, కులంపేరుతో సమాజాన్ని విభజిస్తూ కేంద్రం పబ్బం గడుపుకుంటోందని, కేంద్రం కుయుక్తులను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, గెద్దాడ నగేష్, కె రత్నకుమారి, యాంద్ర మహేష్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రోద్యమ అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం.

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి.**

**లేబర్ కోడ్ ల రద్దు కై ఉద్యమించాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వర్గం అంతా ఐక్యంగా నిలబడి ఉద్యమించాలని, హక్కుల కోసం ,ఉద్యోగ భద్రత కోసం , కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి పిలుపునిచ్చారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాతీయ జెండా ను హాస్పటల్ నాయకురాలు హైమా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సభలో కే బ్రహ్మచారి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా నిలబడి ఉద్యోగ భద్రత కోసం జీతాల పెంపుదల కోసం, హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాక కూడా అనేక సమస్యలతో కార్మిక వర్గం సతమతమవుతున్న స్థితి ఉందన్నారు. అసలైన స్వాతంత్రం కార్మిక హక్కులు పరిరక్షించినప్పుడే అని, ప్రతి కార్మికుడు మూడు పూటలు తిండి తిన్నప్పుడే అని, కార్మికులు కర్షకులు సంతోషంగా ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్రం అని ఆయన అన్నారు. నాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా కార్మికులు ప్రజలు ఐక్యంగా ఉద్యమించారని అన్నారు. నేడు కార్మిక వర్గాన్ని అనేక సమస్యలను సృష్టించి అభద్రతలో ఉన్న దుస్థితికి నెట్టు వేయబడుతునే విధంగా నేటి బిజెపి ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. ఐక్యంగా ఉండాల్సిన ప్రభుత్వం,ప్రజల మధ్య కుల మత ప్రాంతీయ విభేదాలు సృష్టించి తన పబ్బం గడుపుకునేలా ఘర్షణలు సృష్టించి పరిపాలన చేస్తున్న ప్రజాస్వామ్య పద్ధతులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ మరోవైపు కార్మిక సంఘాలు పోరాటం చేస్తున్నప్పటికీ ఏమీ పట్టనట్టుగా కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరం బిగించాలన్నారు . ఈ కార్యక్రమంలో మెడికల్ రిప్రజెంటేటివ్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ ,సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు నాయకులు కొత్తపల్లి రమేష్ బాబు ,పాషా, నందిపాటి రమేష్, మహమ్మద్ జలాల్, గూగులోత్ సక్రాం , సుగుణ, హైమా, భాగ్య, మల్లీశ్వరి, లక్ష్మి ,నాగరాజు, సంధ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు..



## సేవాభావానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు

## అంగన్వాడీ టీచర్ ఉషకు ప్రభుత్వ ప్రశంస పత్రం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తగూడెం పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్ యస్. ఉషాదేవి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరఫున ప్రశంస పత్రం అందుకున్నారు. మహిళా %డ% శిశు సంక్షేమ శాఖలో 2007 నుండి అంగన్వాడీ టీచర్‌గా సేవలందిస్తున్న ఉష, ప్రస్తుతం ఆశ్వారావుపేట గెస్ట్ హౌస్ అంగన్వాడీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు



# కొత్తగూడెంలో ఘనంగా 79వ స్వాతంత్రం వేడుకలు

**పంద్రాగస్టు వేడుకలకు హాజరైన టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /15 ఆగస్ట్ /అక్షరం న్యూస్ :**

అందరికి స్వాతంత్ర ఫలాలు సమానంగా అందిన నాడే నిజమైన స్వాతంత్రం అని టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం పట్టణ కేంద్రంలో పలుచోట్ల నిర్వహించిన 79వ స్వాతంత్ర పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఆయన బీసీ కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 79వ స్వాతంత్ర వేడుకలు వాడవాడల ఎంతో ఘనంగా జరుగుతూ మువ్వన్నెల జెండా ఎగుర వేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అఖండ భారత దేశంలో స్వేచ్ఛ సమానత్వం ఎంతో అవసరమని అన్నారు. నేడు పొందుతున్న స్వాతంత్ర ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని ఆయన అన్నారు. ఓటు దొంగతనం చేసిన బీజేపీకి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ ఉన్నట్లు ఆధారాలతో చూపిన భావి ప్రధాని రాహుల్ గాంధీకి అండగ నిలబడి కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## అందరి త్యాగాల ఫలితం నేటి స్వాతంత్ర్యం

**డాక్టర్ నయీమ్ ఖురేషి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 ఆగస్ట్/ అక్షరం న్యూస్ :**

ముస్లిం మైనార్టీ నాయకులు ఉర్దూఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో ముస్లింల పాత్ర వారి త్యాగాలు వెలకట్టలేనివని, అన్ని మతాలు కులాల భేద భావం లేకుండా స్వాతంత్ర పోరాటం కోసం సమాజంలో అన్ని వర్గాలు పోరాడి ఈ స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, దేశ అభివృద్ధికి అందరు కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

పలుచోట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రిషన్, టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ రెట్ల పట్టికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జుబేర్ సాబ్,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి గౌస్,టౌన్ సెక్రెటరీ ఫయాజ్,అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి,ఎలక్ట్రిషన్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎం.డి షరీఫ్,జిల్లా ప్రధాన కార్యదర్శి యు, కుమార్,సహాయ కార్యదర్శి రఘురాం,కొత్తగూడెం అధ్యక్షులు సమద్,బాలకృష్ణ, మల్లేష్,బాబుజాని, జమాల్ యకూబ్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుపుకుందాం

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**గణపతి, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల గోడప్రతిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 ఆగస్ట్/ అక్షరం న్యూస్ :**

విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం-గణేష్ టెంపుల్ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్నశ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలు అదేవిధంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవస్థానం-పెద్దమ్మగుడి ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా జరుపుకుందామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవస్థానాలు ప్రచురించిన ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆహ్వాన పత్రికలను ఈవోల ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉత్సవాలు రెండింపు ఉత్సాహంతో జరుపుకునేందుకు అన్నివిధాలా సహకరిస్తానని, దేవాదాయ-ధర్మాదాయ శాఖ అధికారులు, పాలకవర్గం, అర్చకులు సమిష్టి నిర్ణయాలతో ఉత్సవాలను విజయవంతం చేయాలని, ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్సవాలకు పోలిసు, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్ శాఖలు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఈవో రజని, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, ఆలయాల అర్చకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై దర్యాప్తు జరిపించాలి

**యూరియా బ్లాక్ మార్కెట్ లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 ఆగస్ట్/ అక్షరం న్యూస్ : యూరియా కొరత పై దర్యాప్తు చేయించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సరిపడా యూరియా సరఫరా చేస్తున్నామని చెబుతుంటే కొరతకు కారణాలేంటో ప్రభుత్వం ఆరా తీయాలన్నారు.కొంతమంది సహకార సంఘాల నాయకులు ఎన్నో ఏళ్ళుగా ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని రైతులకు అందించాల్సిన యూరియా ను అక్రమంగా వ్యాపారులకు అమ్ముకుంటూ లక్షల రూపాయలు గడిస్తున్నారని,దీనిపై సమగ్ర విచారణ జరిపించి యూరియా బ్లాక్ మార్కెట్ లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,రైతులకు సకాలంలో సరిపడా యూరియా సరఫరా చేయాలని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఆటో కార్మికులకు జీవనభృతి 15 వేల రూపాయలు ఇవ్వాలి.

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి డిమాండ్ . ఆటో యూనియన్ మహాసభ.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /15 ఆగస్టు/ అక్షరం న్యూస్:**
ఆటో కార్మికులకు నెలవారీగా రాష్ట్ర ప్రభుత్వం 15వేల రూపాయల భృతి ఇవ్వాలని ట్రాన్స్పోర్ట్ చట్టం ప్రకారం ఆటో కార్మికుల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయని, ఆ సమస్యల ను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ మరియు ఓనర్స్ యూనియన్ నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నూతన ఆటోల అడ్డాను ఏర్పాటు చేసుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను మరియు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి మాట్లాడుతూ ఆటో కార్మికులపై ఒకవైపు ప్రభుత్వం వేధింపులు అధికమవుతున్నాయని రోడ్డు మీద ఆటో ఆపితే ట్రాఫిక్ పోలీస్ వారు ఫోటోలు కొట్టి చలానాలు వేసి ఇబ్బందులు పాల్జెస్తున్నారని, మరోవైపు నెలవారి అద్దెలు చెల్లించలేక ఈ ఎమ్మెలు కట్టలేక అనేక సమస్యలకు నిలయంగా ఆటో కార్మికుల కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఫ్రీ బస్సును తీసుకొచ్చి ఆటో కార్మికుల పొట్ట కొట్టారనీ, ప్రత్యామ్నాయంగా ఆటో కార్మికులకు ప్రభుత్వం వెంటనే 15 వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు .ఆటో కార్మికులంతా ఐక్యంగా మన హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు ఆటో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.




ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కే సత్య, సిపిఎం పట్టణ కార్యదర్శి తులసీరామ్, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాములు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక.**
ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా సంపంగి రాంబాబు, కార్యదర్శిగా నగేష్, కోశాధికారిగా సమ్మయ్య కమిటీ సభ్యులుగా రాఘవేంద్రరావు, జనార్ధన్, నాగేశ్వరరావు, భరత్ ,చిన్న, ఎస్.కె అంజత్, ఎల్.రామ్మూర్తి, గురుజాల రాజేందర్ లు ఏకగ్రీవేంగా ఎన్నికయ్యారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించి,జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 15 ఆగస్టు/ అక్షరం న్యూస్:**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు ఉదయం 08.30 గంటలకు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి,అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని,ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు.
స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని అన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరిని సమానంగా చూడటం,ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు.భిన్న భాషలు,భిన్న జాతులు,భిన్న మతాల కలయిక మన భారత దేశం అని,ఇన్ని విభిన్న సంస్కృతి,సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం మరియు ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని,భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు.ప్రతిఒక్కరూ తమ పనిని మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని,ప్రజలు పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని,మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్లు సీ.హెచ్ శ్రీనివాస్,ఇ.శ్రీనివాస్ డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



### ఆకట్టుకున్న ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థుల వేశధారణ

**కరీంనగర్/చిగురుమామిడి/ఆగస్టు 15 (అక్షరం న్యూస్)**
చిగురు మామిడి మండల వ్యాప్తంగా శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల ప్రజలు గ్రామ గ్రామాన ఘనంగాజరుపుకున్నారు.ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహశీల్దార్ ముద్దసాని రమేష్,మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపిడిఓ బాసం మధుసూదన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సాయి కృష్ణ,సింగిల్ విండో కార్యాలయం ఆవరణంలో చైర్మెన్ జంగా వెంకటరమణారెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మండల బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణంలో పార్టీ మండల అధ్యక్షుడు పోలో సంతోష్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, మరియు మండలంలోని17 గ్రామ పంచాయితీలలో గ్రామ ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిఓ బందారి రాజశేఖర్, రైతు వేదిక కార్యాలయం ఆవరణంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సతీష్, ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రిన్సిపల్ అప్పల సమ్మయ్య, యువసేన యూత్ ఆధ్వర్యం, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గాదెరఘునాథరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయ, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో చింతపూల నరేందర్, బీజేపీ,బిఆర్ఎస్,సిపిఐ పార్టీలు కూడా వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగర వేశారు.గ్రామాలలో కుల సంఘాలు,యువజన సంఘం
నాయకులు జెండా ఎగర వేశారు. ఇందుర్తి ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విద్యార్థులు , భరతమాత, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, మదర్ తెరిసా, మహాత్మా గాంధీ,స్వాతంత్ర సమరయోధుల వేశధారణతో ప్రజలను, విద్యార్థులు ఆకట్టుకున్నారు.ఈ స్వాతంత్ర వేడుకల్లో యువకులు,రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పు నియోజక వర్గంలో జాతీయ జెండా ఎగరావేసిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అయూబ్.







**వరంగల్ / వరంగల్ టౌన్ / ఆగస్టు 15/అక్షరం న్యూస్ –:**
79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అయూబ్ జాతీయ జెండా ఎగరావెసి సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా కొత్తవాడలో సిరాజ్, ఓదెలు, సంపత్ ఆధ్వర్యం లో.. ఎల్. బి. నగర్ లో ఇమేనియెల్, కయిరాతి. శేఖర్ ఆధ్వర్యంలో దేశాయిపేట్ లో కిషన్, గిన్నారం రాజు. నాజ్మత్ పుర బోట్ల ప్రేమలత నితిన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్ష లు బోట్ల ప్రసాద్, క్యాతం శ్రీను. రజిత. రాజశేఖర్ ఆధ్వర్యంలో మరియు. నియోజకవర్గం లోని తదితర ప్రాంతాలలో జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అయూబ్, జన్ను ఆదాం, గిన్నారం రాజు, డివిజన్ అధ్యక్షులు బోట్ల ప్రసాద్, పెండ్యాలా కిషన్ ప్రమీల నూతన్, క్యాతం శ్రీను. పద్మశాలి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ పద్మా. వినోద. రజిత. నితిన్ క్రాంతి ఉమర్.అజార్. ఐత క్రాంతి. తాజామ్ముల్ ఖాన్. వివిదా వాడల పెద్దలు పాల్గన్నారు.



# కొత్తగూడెం జిల్లా కోర్టులో మువ్వెనల జెండా రెపరెప





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/15 ఆగస్టు / అక్షరం న్యూస్ :**
కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వెన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్ సరిత కె.కిరణ్ కుమార్, కే. కవిత, కే సాయి శ్రీ , స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగ%శీ% మాధవరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఉప్పు అరుణ్, చిన్నికృష్ణ, కాసాని రమేష్, మాలోత్ ప్రసాద్ ,మహిళా రిప్రజెంటేటివ్ ఆడపాల పార్వతి సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు నాగలక్ష్మి, ఎన్ . లావణ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. కిరణ్ ,న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చెస్సు ,క్రికెట్, షటిల్ ,కుర్చీలాట ,త్రాడు లాగుడు న్యాయమూర్తులచే బహుమతి ప్రధానం , ఫోటో సెషన్ నిర్వహించారు.

## ఎస్ఐకి ఉత్తమ సేవ పురస్కార అవార్డు



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 15(అక్షరం న్యూస్)**
79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పోత్కపలీ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ది కొండా రమేష్ కు ఉత్తమ సేవ పురస్కారం అవార్డును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐకి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అవార్డును అందించారు

## ప్రశంస పత్రం అందుకున్న ఏవో భాస్కర్



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 15(అక్షరం న్యూస్ )**
ఓదెల మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న భాస్కర్ కు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి ప్రశ్నావస పత్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు ఈ సందర్భంగా ఏవో భాస్కర్ మాట్లాడుతూ ఉత్తమ ఉద్యో గీ గా ప్రశంస పత్రం అనుకున్నందుకు చాలా సంతోషంగా ఉంద ఓదెల రైతు సోదరులకు 79వ స్వతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేశారు

## ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ కింద పడి వ్యక్తి మృతి



ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 15
(అక్షరం న్యూస్) వదల మరియు పోత్కపల్లి మధ్యలో ఉన్న ఎస్సారెస్పీ కాలువ దగ్గర శుక్రవారం ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ కు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక వివరాలకు వెళితే ఓదెల గ్రామానికి చెందిన రైలు రాజు వయసు 45 సంవత్సరాలు కులవృత్తి గీత కార్మికులు మరియు వ్యవసాయం చేసుకుంటూ ఉండేవాడని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపానికి గురై తన వ్యవసాయ భూమి దగ్గర గల రైలు పట్టాలపై ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని మృతురాలు భార్య ఆయిలు శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవాన్ని ప్రభుత్వ జిల్లా ఆస్పటల్ పెద్ద పెల్లికి తరలించి మాచర్ల భద్రపరమైంది రైల్వే కానిస్టేబుల్ జీ తిరుపతి తెలిపారు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు

## ఎస్ఎస్సి లో టాపర్ కు 10016 బహుకరించిన గిరిధర్

ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 15
౦అక్షరం న్యూస్) ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి టాపర్ కు 10016 బహుకరించిన గిరిధర్ నగదు బహుమతిని స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థికి అందించారు కార్యక్రమంలో ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## బి పి ఆర్ ప్రైమరీ పాఠశాలలో ఉత్సాహంగా జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరి చల్మా గ్రామంలో గల బి పీ ఆర్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ బద్దం పురుషోత్తం రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన సమరయోధుల గురించి వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులతో దేశభక్తి సైనికుల వేషం దారుణతో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాలు ధరించి స్వతంత్ర భారత్ కి జై అంటూ నినాదాలు చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు కల్పనా రెడ్డి శిల్ప రవళి సాయికిరణ్ మణికంఠ పేరెంట్స్ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒకటో డివిజన్ భగత్ సింగ్ కాలనీలో శుక్రవారం జాతీయ జెండాను కంక లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఎం, రామాచారి, జిల్లాకమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి హాజరై మాట్లాడుతూ పరాయి పాల నుండి ఎందరో త్యాగదనులు పోరాడి సాధించుకున్న భారతదేశం ఆశించిన లక్ష్యాలను సాధించలేకపోతున్నదని,అన్నారు. పేదరికం నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్నదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే విధంగా కార్పొరేట్ అనుకూల విధానాలు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నదాని , విద్య వైద్యం ఉపాధి సామాన్యులకు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడుతున్నదని కావున రాబోయే కాలంలో స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ప్రజలకు అందుబాటులోకి విద్య వైద్యం ఉపాధి అవకాశాల కోసం మరియు ఈ దేశం పైన రక్షించుకోవడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎం రామాచారి ఎన్ బిక్షపతి, 1వ డివిజన్ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, కే నరసింహ చారి, ఎల్కతుర్తి సరిత, మంద సాంబయ్య శ్రీనివాస్, ముత్తునూరి సంపత్, పి మంజుల, మార్త సంపత్, ప్రహ్లాద్, కే రజిత, ఎడ్ల శ్రీధర్, సారమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

## తెలంగాణ మార్బుల్ టైల్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 15:



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం తెలంగాణ మార్బుల్ టైల్స్ అండ్ బండల కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్ష సిద్దేశ్ ఆధ్వర్యంలో జాతీయజెండా ను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎండి భాష తూడిబిక్షపతి మాజీ ఎంపీటీసీ బర్ల కుమార్,ఎండి రజాక్ ఎండి అజాం బండ సత్యనారాయణ,బండ పాపయ్య, డి,పరమేష్, మొలంగూరు శీను, బుసారి రాజు కర్రె మధు,జి మధు, ఎండీ అబ్బాస్ ఎండీ పెద్ద ఆజం, మహమ్మద్ ఖాజా, ఎద్దునూరి అశోక్, ఆర్ సుధాకర్, కంచర్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## రక్తదాతకు ప్రశంస



పెద్దపల్లి రూరల్ ఆగస్టు 15 అక్షరం న్యూస్

తాను పుట్టి, పెరిగింది కోల్ బెల్ట్ ప్రాంత మైన గోదావరిఖనిలో.. ప్రస్తుతం తన తల్లి జన్మస్థలంలో స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు. 2006 నుండి రక్తం అవసరత లో ఉన్నవారికి.. కులమత భేదాలకు అతీతంగా.. మానవ దృక్పథంతో రక్తదానం చేయడం ప్రారంభించాడు. 2025 ఆగస్టు నాటికి 23 సార్లు తన రక్తాన్ని దానం చేశాడు. తాను చేయడమే కాకుండా ఇతరులు సైతం సామాజిక సేవలో కొనసాగాలని పిలుపునిస్తూ.. ఇతరుల చేత రక్త దానం చేయిస్తున్నారు. గ్రామస్థాయిలో అవసరతలో ఉన్నచోట మినీ మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తూ.. డాక్టర్స్ చేత పరీక్షలు చేసి, వారి సూచనల మేరకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తూన్నాడు. తన సేవలను, పరిశీలించిన పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, అతన్ని ప్రశంసించి, ప్రోత్సహించడం కోసం.. స్వాతంత్ర దినోత్సవం నాడు నిర్వహించే ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమంలో పల్లె శాంతిరాజ్ పేరును పరిగణలోకి తీసుకున్నారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ స్వాతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమంలో పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పల్లె శాంతిరాజును పలువురు పాత్రికేయులు, పెద్దపెల్లి జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు, యువత, దళిత మేధావులు.. తమ గ్రామానికి మంచి పేరు తీసుకుని వస్తున్నందుకు హనుమంతుని పేటకు చెందిన పలువురు పెద్దలు ఆయనను అభినందించారు.పల్లె శాంతిరాజ్ సామాజిక సేవతోపాటు.. మరోవైపు లిదేశ స్వేచ్ఛలి పక్షపత్రిక సంపాదకీయునిగా ఆయన కొనసాగడం గమనీయం.

# పేదల పెన్నిధి - సమ్మయ్య గౌడ్

ాకల్లుగీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ

ాకల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం -కేజీ కేఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పలయ్య

ాఅనంతరం మల్లమ్మ కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత

మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 15/అక్షరం న్యూస్ :



–అర్వణ పల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంగపురపు వెంకన్న మాతృమూర్తి గంగపురపు మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి మల్లమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య మాట్లాడుతూ కేసముద్రం మండలం లో గత 15 ఏళ్ళు గా ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,చీర స్వామి, మోడెం రాజు,వెంకన్న, గంధసిరి యాకాంబ్రం, కామ గాని సారయ్య, గంధసిరి బుచ్చి రాములు,బబ్బురు వెంకటమల్లు, బొమ్మగాని ఎల్లయ్య, గంధం వెంకన్న,గంధం శీను,బబ్బురు శీను, గంధసిరి స్వామి, సాంబయ్య,కందాల రమేష్,శ్రీకాంత్,గంధం వెంకటాద్రి,ఆకుల రంగయ్య,గంధం వెంకన్న,మారగాని యాకాంబ్రం,లింగాల రవి,షేక్ అజిత్,మోడం హర్షిత్,షేక్ సద్దాం,షేక్ ముజాహిద్,హరీష్, పూలమ్మ,శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

..... హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పుస్తకాలు పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అతిథి శ్రీ. మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్ గారితో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గార్లతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పలువురు జిల్లా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసిన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, వ్యవసాయ మార్కెట్ లో అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, చీకురాయి కూడలి వద్ద, కామన్ చౌరస్తా, జెండా చౌరస్తా, మసీదు చౌరస్తా, బస్ స్టాండ్ సమీపంలోని వ్యాన్ అసోసియేషన్, రైల్వే స్టేషన్ హామీల వద్ద మరియు పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, పలువురు తహసీల్దార్లు, జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా గ్రంధాలయం చర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 15/అక్షరం న్యూస్ :



–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రయాకాంతం గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.అనంతరం విద్యార్థులు చేసిన విన్యాసాలు,పిరమిడ్లు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ గౌరవాన్ని చాటేలా ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం పోరాటంలో ఎందరో వీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశభక్తిని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలి" అని తెలిపారు పలువురు విద్యార్థుల ఉపన్యాసాలు ఆలోచింపజేశాయి అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ సంస్కృతుల, జాతీయ నాయకుల వేషధారణలో వచ్చి ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్ షో అందరినీ ఆశ్చర్యచకితులని చేసింది. కార్యక్రమం అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. కన్నుల పండువగా సాగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలితమే మనకు 79వ స్వాతంత్రం

జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్



ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు నేడు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో త్యాగాలు మరియు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని రైతులకు, కార్మిక కర్షక వర్గానికి, ప్రభుత్వ ఉద్యోగులకు, పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన తెలంగాణను అభివృద్ధి చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాబోయే కాలంలో ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమార్‌కి ప్రశంస పత్రం



పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 15 అక్షరం న్యూస్బీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి తాను అందించిన సేవలకు గాను స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రశంస పత్రాన్ని మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య సిబ్బందితోపాటు అధికారులు ఆమెను అభినందించారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ భవనంలో జాతీయ పతాక ఆవిష్కరణ.



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 15/అక్షరం న్యూస్ :-

79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కేసముద్రం లయన్స్ భవన్లో క్లబ్ సెక్రటరీ డాక్టర్ మోహన్ నాయక్ జాతీయ పతాక ఘనంగా ఆవిష్కరణ గావించినారు.ఈ కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ జెడ్ సి యర్ణం శ్రీరాములు,చందా గోపి, ఫాస్ట్ ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వరచారి,ఫాస్ట్ సెక్రటరీ లక్కాకుల సత్యనారాయణ, పాస్ట్ ట్రెజరర్ చింత కర్ణాకర్, సభ్యులు మడిపెద్ది వెంకటేష్, కొలిపాక గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ జన్మదినం సందర్భంగా స్థానిక నగర పాలక అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఖని ప్రధాన చౌరస్తాలో సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ హాజరై కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బొంతల రాజేష్ మాట్లాడుతూ, "మా నాయకుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలి, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో రాష్ట్ర నాయకత్వాన్ని బలపరుస్తాం" అని తెలిపారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి పెద్దల్లి ప్రకాష్ ముస్తఫా మాజీ కార్పొరేటర్లు, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా నికేతన్ లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 15/అక్షరం న్యూస్/-**

మండలంలోని తేగడ గ్రామంలో గల శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు సమరయోధుల వేషధారణ ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఒకటో తరగతి చదువుతున్న లశ్రీత భారతమాత వేషధారణ ధరించి సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలి ప్రకృతిని ప్రేమించాలి. ఒకప్పుడు అమ్మ చందమామను చూపిస్తూ అన్నం తినిపిస్తే ఇప్పుడు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపించే పరిస్థితి ఏర్పడి రేడియేషన్ కు బలైపోతున్నారు మంటూ చక్కటి సందేశాత్మక ప్రదర్శనను సరళమైన రీతిలో అందరికీ అర్థమయ్యేటట్టు ప్రదర్శించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శనకు పలువురు ముగ్ధులై పలువురు చిన్నారులను ప్రశంసల జల్లులతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయురాలు అరుణ రాజేశ్వరి పూజా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తికి చిహ్నం మన త్రివర్ణ పతాకం పరుచూరి రవికుమార్




**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల ఆగస్టు 15/ అక్షరం న్యూస్/**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చైర్మన్ పరుచూరి రవికుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు ఉప్పలపాటి సత్యనారాయణ మచ్చ జగన్నాథం మునిగేల శ్రీనివాసరావు దుబ్బా సత్యం వర్తక సంఘం అధ్యక్షులు శేశేటి సాంబశివరావు సంఘం కార్యదర్శి జీలాని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ జన్మదిన వేడుకలు శుక్రవారం గోదావరిఖని కోర్టు ముందుఘనంగా జరిగాయి. కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో గజమాలతో ఎమ్మెల్యే ని సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్ ఠాగూర్ హాజరైనారు అనంతరం డైనమిక్ నిరుపేద వృద్ధుల ఆశ్రమం లో,అనాధలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మన రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసి శ్రీనివాస్ , ఏజీపీ ముష్క రవి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ వరలక్ష్మి పాత అశోక్ న్యాయవాద మిత్రులు బోయిన శ్రీనివాస్, కా దాసి శేఖర్ యాకూబ్, సాగర్, అవినాష్, అనిల్, విజయ్ రావు తిరుపతన్న తదితరులు కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి చూపు సజీవం..!

**- అనారోగ్యంతో గజ్జెల్లి రాములు మృతి**

**- నేత్రదానం చేసిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఆయన మరణించినా.. చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరి దేహంలో ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు నేత్రదాత కుటుంబం. గోదావరిఖని లక్ష్మీ నగర్ కు చెందిన గజ్జెల్లి రాములు (90) అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతుని కుమారుడు, అడ్వకేట్ గజ్జెల్లి వెంకటేశ్వర్లు - చంద్రకళకు, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అవగాహన కల్పించారు. స్పందించిన వెంకటేశ్వర్లు తన అక్క, బావ విమలక్క - రవీందర్ ద్వారా కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ సతీష్ కుమార్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని భార్య యశోద, కుమారులు, కోడళ్ళు శ్రీనివాస్ - రమాదేవి, వెంకటేశ్వర్లు - చంద్రకళ, కోడలు రాజకుమారి, కూతురు, అల్లుడు ముడతనపల్లి విమలక్క - రవీందర్, మనమండ్లు, మనమరాళ్లు రాజేంద్రప్రసాద్, శివ



కుమార్, శశికాంత్, మమత, పల్లవి, రమ్య, కావ్య అంగీకారం తెలుపడంపట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ, మున్సిపల్ మాజీ చైర్మెన్ తానిపర్తి గోపాల్ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్, రీజనల్ చైర్మెన్ కజాంపురం రాజేందర్ తదితరులు అభినందించారు. రాములు అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# ఓదెల కోర్టు ఆవరణలో జెండా ఎగరవేసిన న్యాయమూర్తి మంజుల

**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 15(అక్షరం న్యూస్)**

79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఓదెల కోర్టు ఆవరణంలో జాతీయ జెండాను ఎగరవేసిన జూనియర్ సివిల్ జడ్జి మంజుల ఈ సందర్భంగా న్యాయమూర్తి మంజుల మాట్లాడుతూ 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆగస్టు 15వ తేదీన మనమందరము స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఆగస్టు 15వ తేదీ ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు ప్రపంచంలో ఎక్కడున్నా జాతీయులు అందరం ఆగస్టు 15వ తేదీన స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా పండుగ గా జరుపుకుంటున్నామని అన్నారు మన దేశం విముక్తి లభించిన రోజును స్వతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ దాదాపు 200 ఏండ్ల బ్రిటిష్ కాలంలో బానిసత్వాన్ని భారతదేశ చవిచూసింది అని 1974 వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన మన దేశం ఈ బానిసత్వం నుండి విముక్తి పొందిందని అప్పటి నుంచి ఆగస్టు 15వ తేదీ మనం స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు ఈ వేడుకలు జరుపుకునేందుకు వీలుగా ఆగస్టు 15 జాతీయ సెలవు దినముగా పాటించడం జరుగుతుందని అన్నారు మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వతంత్ర సమరయోధులు త్యాగాల ప్రతిఫలం అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనం స్వతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుకోవాలని అదేవిధంగా వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశం ఉన్నతకి మా వంతు కృషి చేయాలని వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో ఆ కలలను మనమందరం సహకారం చేయాలని ప్రపంచవ్యాప్తంగా మన దేశం కీర్తి ప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన బాధ్యత అని అన్నారు ఓదెల లో కోర్టు ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారిగా ఆగస్టు 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జండా ఎగరేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆకారం సర్వోత్తమ్ రెడ్డి అడ్వకేట్ దొడ్డిపల్లి సారయ్య అడ్వకేట్ అంబాల నరసయ్య అడ్వకేట్స్ దొడ్డిపల్లి సూర్యనారాయణ అడ్వకేట్స్ వంగల యుగంధర్ రెడ్డి అడ్వకేట్ ఆకారపు రామకృష్ణ రెడ్డి అడ్వకేట్స్



అంబాల రాజు అడ్వకేట్ తో పాటు లక్ష్మణ్ సాయికుమార్ అడ్వకేట్ తాగాపు రమేష్ తోపాటు పోలీస్ సిబ్బంది కోర్టు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ ఆఫ్ పోలీస్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.లిఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మరియు భారతదేశ మంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు.ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఎ ఓ శ్రీనివాస్, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ , సిపిఓ, ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి టౌన్షిప్‌లో రోడ్డు ప్రమాదం పెయింటింగ్ కార్మికుడు మృతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

రామగుండం విద్యుత్ నగర్‌కు చెందిన మేకల మల్లేష్ (50) శుక్రవారం ఉదయం జ్యోతి నగర్ ఎన్టిపిసి టౌన్షిప్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మల్లేష్ తన తోటి కార్మికుడితో కలిసి టీవీఎస్ ఎక్సెల్ పై టౌన్షిప్‌లోని పెయింటింగ్ పనులకు వెళుతుండగా, వెంకటేశ్వర్ ఆలయం దగ్గరికి చేరుకున్న సమయంలో బొడ్డున సంజయ్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన %=%15 మోటార్‌సైకిల్ మల్లేష్ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మల్లేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో, అతన్ని కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న మల్లేష్ ఈరోజు సాయంత్రం ప్రాణాలు కోల్పోయాడు. కుమారుడు మేకల వంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గోదావరిఖని చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించిన వ్యాళ్ల హరీష్ రెడ్డి

## కెసిఆర్ ఆలోచనా పోరాట త్యాగాలతోనే తెలంగాణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్పాటు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాల్గోని జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుబావుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ యువకుల ఆరాధ్య దైవం కేసిఆర్ ఆలోచన రూపకల్పనతో శాంతియుత ఉద్యమం ద్వారా తెలంగాణ సాధించుకున్నామని, అభివృద్ధి చేస్తున్న సమయంలో అబద్ధాలు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను రైతులను హామీలు అమలు చేయక నట్టేట ముంచిందని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గం లో కూడా పేద ప్రజల వైద్యానికి 500 కోట్ల రూపాయలతో వైద్య కళాశాల అనుబంధంగా ఆసుపత్రి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిల పడ్డదని ఇంకా మాయమాటలు చెప్పేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. తిరిగి బంగారు తెలంగాణ సాధనకు కెసిఆర్ మరోమారు ముఖ్యమంత్రి కావడమే తెలంగాణ ప్రజల ముందున్న కర్తవ్యం అని ఆ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రామగుండం మాజి ఆప్షన్ నెంబర్ తస్నీమ్ భాను జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, నడిపెల్లి సాయికుమార్, అనుముల కళావతి, పర్స స్వాతి, కొండ సురేష్, బూరుగు వంశీకృష్ణ, ఉస్మాన్, మోబిన్, పోయిల రవి, ఉదయ్, కదార్ల శ్రీధర్, రోడ్డ సంపత్, గుంపుల లక్ష్మి, అల్లి గణేష్,



షరీఫ్, వాసాల రమేష్, శ్యామ్, యుగంధర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## వనవాసి లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగష్టు 15/ అక్షరం న్యూస్/**

వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామీణ వైద్యురాలు సుధారాణి జెండా ను వేగుర వేశారు. ఈ కార్యక్రమాలనికి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ మాజీ సర్పంచ్ మజ్జి శోభా రాణి విచ్చేశారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు వందల యేళ్ళ బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొందిన రోజే ఈ రోజు అని ఆమె అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకిలించిన ఎందరో భారతమాత ముద్దు బిడ్డల త్యాగాల ఫలితమే మనం ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపకుంటున్నామని ఆమె అన్నారు. దేశభక్తికి చిహ్నం మన మువ్వన్నెల జెండా. కాబట్టి ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆమె అన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశా లత ఉపాధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్ కార్యదర్శి జవ్వాది మురలీకృష్ణ నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు కమిటీ సభ్యులు పోలిన రమాదేవి పున్నమరాజు లలిత రాజేష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజున 79వ స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## కలిసికట్టుగా పనిచేస్తే సత్వర న్యాయం అందించగలం

### – జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల.



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 15 అక్షరం న్యూస్**

కోర్టుల్లో న్యాయవాదులు బెంచి కలిసికట్టుగా పనిచేస్తేనే కక్షిదారులకు సత్వర న్యాయం అందించగలమని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు ఒగ్గు కళాకారులచే మీడియేషన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి చేసిన కళా ప్రదర్శనలు కార్యక్రమంలోని పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం 40 సంవత్సరాల ప్రాక్టీసు పైబడిన న్యాయవాదులను శాలువాతో సన్మానించారు అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ సెక్రటరీ కె స్వప్న రాణి సీనియర్ సివిల్ జడ్జీలు బి.శ్రీనివాసులు భవాని. జూనియర్ సివిల్ జడ్జ్ లు ఎన్.మంజుల మట్ట సరిత బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లకిడి భాస్కర్ కోటగిరి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు అడ్వకేట్ క్లర్కులు కోర్ట్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## స్వతంత్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలి....

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



స్వతంత్ర సమర యోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని బ్రిటీష్ దాస్య శృంఖలాలను%శీ%డి విడిపించిన సమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. అదనపు జిల్లా కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా 257 స్వయం సహాయక సంఘాలకు రూ. 13 కోట్ల 8 లక్షల 23 వేల రూపాయల బ్యాంక్ లింకేజీ , స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ తరపున రామగుండం , ధనశ్రీ పట్టణ సమాఖ్యలలో భాగమైన అర్హులైన స్వశక్తి మహిళా సంఘ సభ్యురాళ్లకు ఋణ భీమాకు సంబందించి రూ. 3 లక్షల 29 వేల 120 రూపాయల విలువైన చెక్కులను ఎం ఎల్ ఎ చేతుల మీదుగా పంపిణీ చేశారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మేయర్లు బంగి అనిల్ కుమార్ , జాలి రాజమణి , మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , కొలిపాక సుజాత ,ముస్తాఫా , పలువురు నాయకులు , రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , ఎ సి పి శ్రీహరి , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక, నగర పాలక సంస్థ ఉద్యోగులు , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీపీసీ రామగుండం – తెలంగాణలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 15 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టీపీసీ రామగుండం –తెలంగాణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఎన్టిపిసి లో ఉత్సాహంతో, వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ూ% హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ చందన్ కుమార్ సమంత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిఐఎస్ఎఫ్ బలగాల ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం ఆపరేషన్స్ %ూ% మెయింటెనెన్స్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఏ.కే. త్రిపాఠి మే డే పార్కులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, తెలంగాణ ఆపరేషన్స్ %ూ% మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ ముఖుల్ రాయ్, ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ బినోయ్ జోస్ వేర్వేరు ప్రాంగణాల్లో పతాకావిష్కరణ చేసి, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. తన ప్రసంగంలో సమంత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో ఎన్టీపీసీ పాత్రను వివరించుతూ, ఆపరేషనల్ ఎక్సలెన్స్, పర్యావరణ పరిరక్షణ, సామాజిక అభివృద్ధి, సిఎస్ఆర్ కార్యక్రమాలు, సమాజ సంక్షేమం, భద్రత వంటి అంశాలను ప్రాధాన్యంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమ విజయానికి తోడ్పడిన అన్ని భాగస్వాములు, పరిపాలనా అధికారులు, పోలీసు శాఖ, స్థానిక సర్పంచ్, సమాజ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బాలభవన్ పిల్లలు, కేంద్ర విద్యాలయ, శ్రీ చైతన్య, సెయింట్ క్లేర్, జడ్పీ, సద్దేవా పాఠశాలల విద్యార్థులు దేశభక్తి స్ఫూర్తి నింపిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. హోప్ మెరిటోరియస్ అవార్డు, హెల్త్ చాంపియన్ అవార్డు, ఐసిహెచ్ %ూ% పాఠశాల సిబ్బంది అందించిన ప్రోత్సాహక మిమెంటోలు, ఉత్తమ సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ప్రశంసా గుర్తులు ప్రదానం చేశారు. జిఇఎం





బాలికలకు సైకిళ్లను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత, లేడీస్ క్లబ్ సభ్యులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యూనియన్ల సభ్యులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది కుటుంబాలతో సహా పలువురు విశిష్ట అతిథులు పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## లిబిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ..!!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



దేశంలోని 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోదావరిఖని లక్ష్మీనగర్ ప్రధాన చౌరస్తాలో భాజపా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీనగర్ మండల బిజెపి అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. “స్వాతంత్ర్యం సాధించడానికి పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను మనం మరువకూడదు అన్నారు. వారి త్యాగాల పట్ల కృతజ్ఞతగా ప్రతి ఒక్క భారతీయుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు ఎంతగానో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెరుగు హన్మంతు గౌడ్, బల్మూరి అమరేందర్ రావ్, క్యాతం వెంకట రమణ మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ మరియు మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ ,గుండబోయిన భూమయ్య నాయకులు మచ్చ విశ్వాస్,అందె రాజకుమార్ చారి,,జక్కన బాలు,జక్కుల నరహరి,అభి గౌడ్,మెరుగువరీనివాస్,బీయాల మహేందర్,బండారి శ్యాం పటేల్,జక్కుల ప్రవీణ్,పెండ్యం సత్యనారాయణ,హర్ష,నరేష్,నాగరాజు,భాస్కర్,పవన్,బుంగ మహేష్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 15: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ గారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం ఉదయం జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని, విద్యుత్, నీరు, రోడ్లు, వైద్యం, విద్య రంగాల్లో పలు ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు. గిరిజనులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల సంక్షేమం, యువత స్కిల్ డెవలప్మెంట్, మహిళా శక్తికరణపై ప్రత్యేక పథకాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలు పాలకులతో కలిసిపనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జాలి రాజమణి కొలిపాక సుజాత మహంకాళి స్వామి బొంతల రాజేష్ పాత పెల్లి ఎల్లయ్య తిప్పారపు సుదర్శన్ బాల అంకుస్ నెల కంటి రాము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద బిఎమ్ఎస్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద భారతీయ మజ్దూర్ సంఘ కాంట్రాక్ట్ కార్మిక సంగ్ ఎన్టిపిసి యూనిట్ ప్రధాన కార్యదర్శి జి పురుషోత్తం జెండా ఆవిష్కరించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్ ఎన్ టి పి సి కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ జిల్లా రాష్ట్ర కేంద్ర బిఎంఎస్ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలియజేయడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ కార్మికుల సమస్యలను బట్టి కార్మికుల కోరిక మేరకు మేము ఎన్టిపిసి యాజమాన్యంతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమం లో బి ఎం ఎస్ నాయకులు హరి రాజిరెడ్డి, అగ్గు అజయ్, లెక్కల పవన్, దాసరి రాజకుమార్, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, మంద శ్రీనివాస్, పల్లెర్ల సందీప్, శ్రీకాంత్, సుబ్బరాజు, పులి వంశీ, సిహెచ్ కొమరయ్య, తోట రవి, కార్మికులు పాల్గొన్నారు.

## మృతి చెందిన సెంట్రింగ్ హెల్పర్ కుటుంబానికి గృహ నిర్మాణ సంఘం 20 వేల ఆర్థిక సహాయం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టిపిసి మల్కాపూర్ కు చెందిన సెంట్రింగ్ హెల్పర్ కార్మికుడు శ్రీరాముల రవి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి గృహ నిర్మాణ సంఘం ఎన్ టి పి సి నాయకులు శుక్రవారం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఎన్టిపిసి కృష్ణ నగర్ లోని గృహ నిర్మాణ సంఘం కార్యాలయం ముందు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు చల్లూరి మల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ గౌడ్ స్వతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం శ్రీరాముల రవి కుటుంబానికి చెల్లూరి మల్లయ్య చేతుల మీదుగా 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ తాపీ మేస్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్ జి వన్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్తమ కార్మికులకు అవార్డులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఏరియా–1 జియం కార్యలయము నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా హాజరయిన ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ , విశిష్ట అతిథులుగా ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు శ్రీమతి డి. అనిత లలిత్ కుమార్ గార్లు హాజరయి జాతి పితామహత్మ గాంధీ చిత్ర పటానికె పూల మాల వేసి, కొబ్బరి కాయ కొట్టి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఎస్అండ్పిసి చేపట్టిన మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వెకరించడం జరిగినది.

ఈ సందర్భముగా ముఖ్య అతిథి ఆర్జీ –1 జియం మాట్లాడుతూ ఆర్జీ–1 ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతా మరియు ఆర్జీ–1 ఏరియాలో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమముల గురించి తెలియజేసారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వెడుకల సందర్భముగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయిన 9 మంది ఉద్యోగులను శాలువాలు మరియు జ్ఞాపకము బహుకరించి వారివి సన్మానించటం జరిగింది. 1). . సుందిళ్ళ ఎల్లయ్య, టెండాల్, జిడీకే 1%ూ% 3 ఇంక్లైన్,2). పల్లె శ్రీకాంత్ యాదవ్, సపోర్ట్ మెన్ జిడీకే 1 %ూ% 3 ఇంక్లైన్,3). అన్నెపు సుధాకర్, లైన్ మెన్, జిడికే 2 %ూ% 2 ఎ ఇంక్లైన్ ,4). పంజాల రవి సపోర్ట్ మెన్, జిడికే 2 %ూ% 2 ఎ ఇంక్లైన్,5). నామని శ్రీనివాస్, ఇ.పి ఆపరేటర్, జిడీకే ఓసి 5, 6). యండి షబ్బీర్ అహ్మద్ జనరల అసిస్టెంట్ జిడీకే ఓసి 5, 7). మొదుంపల్లి రామస్వామి, ఎలెక్ట్రిషన్, జిడికే 11 ఇంక్లైన్, 8). జక్కుల శ్రీనివాస్ యస్.డి.యల్/యల్ హెచ్ డి ఆపరేటర్, జిడికే 11 ఇంక్లైన్, 9). బుదిమ సమ్మయ్య, జనరల అసిస్టెంట్ జిడికే సియస్.పి –1, వీరిని జియం గారు ప్రత్యేకముగా అభినందించారు. ఉత్తమ యస్.సి.డబ్ల్యూఎ ఉద్యోగిగా ఎంపికయిన శ్రీ రౌతు లక్ష్మినారాయణ ఇ.పి ఆపరేటర్, జిడీకే ఓసి 5 గారిని కొత్తగూడెం గారిని కొత్తగూడెం ప్రధాన వేడుకలలో సన్మానించడం జరుగుతుంది. భారతీయులంతా ఐక్యమత్యంగా కలసి మెలిసి ఉండాలని, కుల, మత, జాతి బేదాలు లేకుండా భారతీయులంత ఒకటే అనే సిద్దాంతం ముందుకు సాగాలని, త్వరలోనే దేశం కూడా అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశ ఔన్నత్యాన్ని నలువైపుల చాటడానికె ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని, అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ సంవత్సర వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి కష్టపడి, అంకిత భావంతో, కలసి మెలసి పనిచేసి రక్షణతో ఉత్పత్తి సాధించి, దేశ ప్రగతిలో మన వంతు కర్తవ్యాన్ని చాటుకోవాలని వారు తెలియజేస్తూ అందరికే 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాల కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇందులో సింగరేణి హైస్కూల్, సెక్టార్ హార్ట్ హైస్కూల్, సెంట్ పాల్ హైస్కూల్, ఉషోదయ,శ్రీరామ హైస్కూల్, వివేకానంద స్కూల్, జెడ్.పి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు పాల్గోన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, జీఎం క్వాలిటీ భైద్య, సిఎంఓఏఐ నాయకులు కోల



మల్లేశం, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీరు పి.రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్, 11 గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజీఎం ఫారెస్ట్ కర్ణ, ఏరియ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి,సాంబశివ రావు, జి.ఎల్.రాజు, ఎస్.సి వసంత్ కుమార్, డి.వై.పిఎం వేణు, సినియర్ పీఓ లు శ్రావణ్ కుమార్, హనుమత్ రావు మరియు గనుల మేనేజర్లు, ఫిట్ సెక్రటరీలు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు తదితరులు పాల్గోన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి...

**ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటాలి..నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..**

**మౌలిక వసతుల కల్పనలో పెద్దపీట...సబ్బితం జలపాతం అభివృద్ధి కోసం ?6.కోట్ల రూపాయలు మంజూరు త్వరలో పనులు ప్రారంభం...పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం సబ్బితంలో గ్రామంలో శుక్రవారం రోజున ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని ? 55 లక్షల రూపాయల నిధులతో ఫారెస్ట్ అధికారులు,నాయకులతో కలిసి ప్రారంభించిన తదుపరి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు అలాగే ? 32 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పలు సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...ముందుగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే విజయరమణా రావు గారు... ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూ...ప్రతీ ఇంటిలో మొక్కలు నాటాలని, ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని పనులు సకాలంలో ప్రారంభించి పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు రేవంత్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగు పరచడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6కోట్లు నిధులు మంజూరు చేయించానని, రోడ్డు కోసం కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజయరమణ రావును నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డిఫ్ఓ శివయ్య,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సతీష్ కుమార్, కల్వచర్ల సెక్షన్ అధికారి అమీరుద్దీన్, సబ్బితం జోన్ బీట్ అధికారి మాధురి, గ్రామ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బండారి రాంమూర్తి, సందనవేన రాజేందర్, కలబోయిన మహేందర్,ఆడెపు వెంకటేష్, గంట రమేష్, చందా శంకర్, నూనె రమేష్,గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్,గుర్రాల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**... రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్**

**1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 02 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ**

**మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 155 కోట్ల 80 లక్షలు ఆదా**

**అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు**

**పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి**

**ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి**

**ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి**

**పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు**

**అమృత 2.0 క్రింద 293 కోట్లతో, ఎస్.టి.పి, పైప్ లైన్ నిర్మాణానికి చర్యలు**

**స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -15 అక్షరం న్యూస్**

ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు.

మహిళల పై భారం పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సీడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సీడీ సోమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సోంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని అన్నారు.

70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల




మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు.కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు.

-కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84



లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథధి లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. 561 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 39 కోట్ల పెట్టుబడితో 44 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 12 యూనిట్ లను మంజూరు చేశామని, టీ - ప్రైడ్, టీ - ఐడియా క్రింద 27 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 2 కోట్ల 41 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. నంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చోప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మద్నూర్ మండల కేంద్రంలో స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహణ

**మద్నూర్ /ఆగస్టు 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**



కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలో స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున ఆయా పాఠశాలల విద్యార్థులు మంచిగా ముస్తభై పరబాత్ పెరి పలు విధుల గుండా స్వతంత్ర దినోత్సవం స్లోగన్ చెప్పుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మద్నూర్ గ్రామ పంచాయతీ జాతీయ జెండా పంచాయతీ సెక్రటరీ సందీప్, మద్నూర్ పోలీస్ స్టేషన్ జాతీయ జెండా ఎస్. ఐ. కొండా విజయ్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ముజిబ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాణి, సొసైటీ కేంద్రంలో సెక్రెటరీ బాబు రావు, మద్నూర్ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఆయా కార్యాలయాలలో సంబంధిత అధికారులు 79వ స్వతంత్ర దినోత్సవం జాతీయ జెండా ఎగురా వేసి జాతీయ గీతం భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది.

# హమాలి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం చేసిన గంట సంజీవరెడ్డి

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 15/అక్షరం న్యూస్ :**



-కేసముద్రం మండల కేంద్రంలోని విజయలక్ష్మి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ లో వలసాని మురళి హమాలిపని చేస్తూ జీవనం కొనసాగించేవారు.అదేవిధంగా అట్టి పరిశ్రమ యజమాన్యం వ్యవసాయ మార్కెట్లో రైతుల సరుకులు కొనుగోలు చేసిన వాటిని కాంటాలు ఎగుమతి దిగుమతులు తదితర పనులు చేసేవారు అతను కుటుంబ ఆర్థిక కారణాల రీత్యా ఈ నెల 9 న చనిపోయినాడు అని అతని ఆత్మ శాంతి కొరకు మార్కెట్ ను బందు కోరగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి బంధు చేయకుండా అతని కుటుంబానికి 5000 రూపాయలను అందజేయడం జరిగింది.అట్టి డబ్బులను ఆ యొక్క కుటుంబం పక్షాన అట్టి మిల్లు పెద్దమనిషి యగు బోడ వీరన్న నాయక్ తీసుకున్నాడు. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మార్కెట్ కమిటీ చైర్మన్ గారికి అదేవిధంగా పాలకమండలికి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విధానం మూలంగా అట్టి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడం హర్షించదగినదని ఆయన అన్నారు.ఇట్టి డబ్బులను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ ప్రత్యేక హొదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు గ్రేడ్ 3 రాజేంద్రప్రసాద్ రైతు నాయకులు, వ్యాపారవేత్తలు, పాలకమండలి సభ్యులు, మార్కెట్ సిబ్బంది,హమాలిలు, దడువాయిలు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అసిఫ్ పాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ జన్మదిన వేడుకలు.. వెయ్యి మందికి అన్నదానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఎన్ టి పి సి పట్టణ అధ్యక్షులు అసిఫ్ పాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.మేడిపల్లి సెంటర్లో కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానస ఠాకూర్ అనుతాం, నీదీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ఈ రోజు ఉదయం మేడిపల్లి సెంటర్లో ఘనంగా జరిగింది. అనేక మంది కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వేడుకను అట్టహాసంగా జరిపారు. ఈ సందర్భంగా దాదాపు 1000 మందికి పైగా పేద ప్రజలకు, పాదయాత్రికులకు, స్థానిక నివాసితులకు ఉచిత భోజనం అందజేయడం జరిగింది. వివిధ రకాల పదార్థాలతో, శుభ్రమైన, రుచికరమైన భోజనాన్ని అందించి, ఈ కార్యక్రమాన్ని ఒక మానవతా దృక్పథంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా మాట్లాడుతూ, “గౌరవ రాజ్ ఠాగూర్ గారు రామగుండం అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిన నేత. గ్రామీణ ప్రాంతాల ప్రగతికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఈ మహానేత జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం మాకు గర్వకారణం. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తాం,” అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభజన అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 15/అక్షరం న్యూస్ :-**

భారతదేశ 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కేసముద్రం మండలం బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో పార్టీ అధ్యక్షులు డాక్టర్ నజీర్ అహ్మద్ జాతీయ జండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ నీలం సుహాసిని -దుర్గేష్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, కముటం శ్రీను, పిఎసిఎస్ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సట్ల వెంకన్న, సట్ల శీను,ముత్యాల శివకుమార్,తరాల సంపత్,నల్ల కిరణ్,బానోత్ వెంకన్న నాయక్,మాజీ సర్పంచ్ ఎనుముల ప్రభాకర్,గొట్టం లక్ష్మణ్,శుభస్, నర్సింగం వెంకన్న,రమేష్, బానోత్ తారాసింగ్,బానోత్ శంకర్ నాయక్,ధరావత్ బీమా,వంగల అశోక్,కుమార స్వామి,సిరికొండ ప్రశాంత్, తదితరులు పాల్గొని జెండాకు వందనం చేశారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-**

79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గాంధీ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరించి అనంతరం మున్సిపాలిటీకార్యాలయం,గాంధీ సెంటర్,కాంగ్రెస్ పార్టీ,అంబేద్కర్ సెంటర్, డిసిసిబి బ్యాంక్ నందు జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సమాజంలో సమానత్వం మరియు అభివృద్ధి సాధించడం మనందరి బాధ్యత.యువత దేశ భవిష్యత్తు, వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

# డి సి హెచ్ ఎస్ కు ప్రశంస పత్రం



పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 15 అక్షరం న్యూస్

డి సి హెచ్ ఎస్ జిల్లా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సూపర్నట్ డాక్టర్ శ్రీధర్ కు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ తో పాటు పలు సేవా కార్యక్రమాలకు గాను ఆయనకు ఈ ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ను జిల్లా అధికారులతో పాటు వైద్య సిబ్బంది అభినందించారు.

## ఎస్సై కి ఉత్తమ సేవ పురస్కారం



కరీంనగర్/ చిగురుమామిడి/ఆగస్టు 15 (అక్షరం న్యూస్)

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన,చిగురుమామిడి మండల ఎస్సై సాయి కృష్ణ కి ఉత్తమ సేవ పురస్కారం లభించింది. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కలెక్టర్ సత్పతి చేతుల మీదుగా శుక్రవారం పోలీస్ పేరడ్ గ్రౌండ్లో అందుకోవడం జరిగింది.

## ఉత్తమ తహసీల్దార్‌గా ధనియాల వెంకటేశ్వర్లు

- **మంత్రి తుమ్మల చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకు తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు.**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 15 /అక్షరం న్యూస్ : భద్రాచలం తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ వ్యవధిలోనే భద్రాచలం ఉత్తమ తాసిల్దార్ గా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదగా 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రశంసా పత్రం అందుకున్న భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు.పలువురు హర్షం వ్యక్తం చేశారు మరియు భద్రాచలం గిరిధర్ బుద్ధ నరసింహా రావు. భద్రాచలం రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయం ముందు జాతీయ పతాకావిష్కరించిన అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగష్టు 15 /అక్షరం న్యూస్ :

పట్టణంలోని డివిజన్ ఆల్ పెన్షనర్స్ కార్యాలయం ముందు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత జాతీయ పతాకాన్ని అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఎగురవేశారు. ముందుగా గాంధీ మహాత్ముని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి. తెల్ల దొరల పాలనను వ్యతిరేకించి గాంధీ మహాత్ముని అహింస సిద్ధాంతం ద్వారా స్వాతంత్ర్యం పోరాటాలను సాధించిన దినం ఈరోజు. వారు నిర్వహించిన పోరాటాలను వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి గ్రీన్ భద్రాద్రి మాజీ చైర్మన్ బోనాల సూర్యనారాయణ ఐటీసీ నాయకులు సత్యనారాయణ. బి ఆర్ ఎస్ నాయకులు తుమ్మల ధనేశ్వర రావు. ఎస్ రాజబాబు. టి శివప్రసాద్.పరిటాల సుబ్బారావు.మాదిరెడ్డి రామ్మోహనరావు. గంజి బాబు. గోర్స మురళీకృష్ణ. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. నాళం సత్యనారాయణ. రాము. దాసు. రాంబాబు. వద్దే రాంబాబు. జిసిసి కోటేశ్వరరావు అప్పల రెడ్డి మహిళా నాయకురాలు కేఎస్ ఏ ఎల్ ఎస్ ప్రభావతి. విజయలక్ష్మి. తదితర నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం భద్రాచలం డివిజన్ సీనియర్ ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి రాళ్ల బండి బాలాజీ రావు నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ కార్యక్రమం మరియు తేనీటి విందు కార్యక్రమం నిర్వహించారు.

## భద్రాచలం టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- **ఈ కార్యక్రమంలో స్థానిక భద్రాచలం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండా ఎగరవేశారు**



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 15 /అక్షరం న్యూస్ :

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో త్యాగాలు చేయడం జరిగింది అటువంటి త్యాగమూర్తులని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగవలసిందిగా చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల ప్రదీప్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ఎందరో త్యాగమూర్తులను స్ఫూర్తిగా తీసుకుంటూ, ఐకమత్యంతో ముందుకు సాగాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాచలం టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శంకర్ సింగ్, గౌరవ సలహాదారు ఉమామహేశ్వరరావు, రాంబాబు, శేఖర్, సుందర్ రెడ్డి, అధ్యక్షులు ఆకుల ప్రదీప్, ఉపాధ్యక్షులు ఆవుల రాజేష్, సెక్రటరీ కుమార్, ట్రెజరీ రాంప్రసాద్, మరియుమంగీలాల్, భాను, సతీష్,అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది...

## భద్రాచలంలో గర్జించిన స్వాతంత్ర్య స్ఫూర్తి

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కుంజా ధర్మా పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 15 /అక్షరం న్యూస్ :

బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. భద్రాచలం బస్టాండ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా ఉత్సాహభరిత ప్రసంగంతో ప్రజల్లో దేశభక్తి జ్వాలను రగిలించారు.శ్రీ ధర్మా మాట్లాడుతూ %-% 1857లో తొలి స్వాతంత్ర్య సమరం నుంచి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందే వరకు, మన దేశ చరిత్ర త్యాగాలతో, పోరాటాలతో రక్తసిక్తమైందని గుర్తుచేశారు. జల్లియన్‌వాలాబాగ్ నరమేధం, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ గారి వీరోచిత పోరాటం వంటి సంఘటనలు ఈ నేల గర్వకారణాలని అన్నారు.స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల రక్తం ఒక్క బొట్టు వృథా కాకుండా, ఈ దేశాన్ని బలంగా, గర్వంగా నిలుపుకోవడం ప్రతి భారతీయుడి పవిత్ర బాధ్యత అని పిలుపునిచ్చారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రత, అభివృద్ధి, రైతు%-%పేద సంక్షేమం, మౌలిక సదుపాయాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు.ఆపరేషన్ సింధూర్ వంటి సైనిక విజయాలు, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే ప్రభుత్వ ధైర్యసాహసాల నిదర్శనమని స్పష్టం చేశారు. దేశం కోసం చేసిన త్యాగాల జ్యోతి ఎప్పటికీ ఆరిపోకుండా, ప్రతి పౌరుడు దేశం కోసం జీవించే సంకల్పంతో ముందుకు రావాలని శ్రీ ధర్మా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, చెల్లుబోయిన వెంకన్న,మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్ర శేఖర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు,బీజేవైఎం . నాయకులు మునిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల కార్యదర్శులు కనసాని శ్రీనివాస్, దురుసోజు పాండురంగ చారి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, ఓం సాయి, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 15 /అక్షరం న్యూస్ :

టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రటరీ బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు వాళ్ళ త్యాగాలు ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించింది అని, అది సాధించిన త్యాగ మూర్తులు అందరికి ప్రతి భారత పౌరుడు రుణపడి ఉంటాడని తెలుపుతూ.. ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబాబు మాట్లాడుతూ ఐక్యమత్యంతోనే ముందుకు పోతే ఎంతటి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసుకోవచ్చు అని స్వాతంత్ర పోరాటం తెలియజేస్తుందని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, శ్రీ కుమార్, గంగరాజు, గాంధీ అనిల్ కుమార్ ప్రమోద్ శ్రీనివాస్ రాజు అంజిబాబు విజయ కుమారి రూప సదానందం రాజ్యలక్ష్మి తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 15 /అక్షరం న్యూస్ : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముందుగా దేశ నాయకుల చిత్రపటాలకు లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించగా తాత గుడి సెంటర్లోని ఎల్ఎఫ్ కాంప్లెక్స్ ఆవరణలో విద్యా సంస్థలకు కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య జాతీయ జెండాను ఆవిష్కరించి చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు మాట్లాడుతూ భరతమాత బానిస సంఖ్యలను తెంచేందుకు ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. సుదీర్ఘకాలం సాగిన స్వతంత్ర ఉద్యమంలో చిన్న పెద్ద ఆడ మగ తేడా లేకుండా దేశ విముక్తి కోసం పోరాటాలను కొనసాగించారని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థి స్వాతంత్ర సంగ్రామం గురించి కచ్చితంగా తెలుసుకోవాలని అప్పుడే మన భారతదేశ గొప్పతనం తెలుస్తుందని అన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యను అభ్యసించి భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటాలని కోరారు. భారతదేశంలో దొరికే స్వేచ్ఛ ఏ ఇతర ప్రాంతంలో దొరకదని మన దేశం రాజ్యాంగం ప్రపంచంలో అత్యుత్తమమైనదని వారు సందర్భంగా అన్నారు. అనంతరం చిన్నారులు దేశభక్తి గీతాలను ఆలపించడంతోపాటు దేశభక్తి పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం

- **పంద్రాగస్టు నాడే పీవో పండంటి బిడ్డ కు తండ్రి.**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 15 /అక్షరం న్యూస్ : నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి.స్వరం కూడా మారింది. సామాన్యుల నుంచి, ఐఏఎస్ ల వరకు ప్రభుత్వ దవాఖానాకు పయనం కడుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే....భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు.ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు

### సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం..

సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయినప్పటికీ...బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు

### పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రి.

ఆగస్టు15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యలో తనదైన శైలిలో మార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఫీవో రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా. వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడం అందరి చేత ప్రసంశింప జేసింది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్‌మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాపా విజయ్,మిడ్ వైఫ్ విజయం శ్రీ, పుష్పలతహెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సునీత, కళ్యాణి, ఓ.టి అటెండెంట్స్ నిర్మల, సుజాత, ఖాజా, శివ ఏ డి ఎం హెచ్ ఓ డా. సైదులు,డా. చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ ఐఏఎస్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, వివిధ యూనిట్ అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.



# ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో ఘనంగా 79 వ భారత స్వతంత్ర దినోత్సవం

- **భారత స్వంతంత్ర పోరాటం లో దేశ సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్ని శలు కృషి చేసి ఆసువులు బాసిన మన జాతి పిత మహాత్మాగాంధీ, పపండిత జవహర్ లాల్ నెహ్రు లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాదించుకున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు15 /అక్షరంన్యూస్:

79 వ భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పథకాన్ని ఈ సందర్భంగా అధికారులకు, ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థినీ విద్యార్థులకు 78వ భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలుపుతూ, ఆయన మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దేశ భక్తులందరికి అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగ ధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటివారు మనకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని, మహనీయుల ఆశయాలు త్యాగల స్ఫూర్తి తో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్భంగా నిలుస్తున్నాయని, వేల సంవంత్సరాల చారిత్రిక సాంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి సామరస్య సహనమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మనదేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజన్సీ ప్రాతంలో ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగునీరు. త్రాగు నీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందులకు ఎంతో సంతోషిస్తున్నాను.

### గిరిజన విద్యా సంక్షేమం:



(గిరిజన విద్యా మరియు సంక్షేమం)ఆశ్రమ పాఠశాలలు-60పోస్టు మెట్రిక్ హాస్టల్స్-33ప్రీ మెట్రిక్ హాస్టల్స్-22 పాఠశాలలు-234మొత్తయు349మొత్తం విద్యార్థుల సంఖ్యు-28592025-26 వస్తువుల పంపిణీ వివరములు: 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అవసరమగు నోట్ పుస్తకములు, బెడ్ షీట్స్, కార్పెట్స్, టవల్స్, రెండు జతల యూనిఫార్మ్ మరియు ఒక జత తెలుపు యూనిఫార్మ్, నైట్ డ్రెస్సులు, టీ-షర్ట్ %ఁ% షార్ట్ సరఫరా చేయుట జరిగినది.. ఉద్దీపకం -2 వర్క్ బుక్స్ :- ప్రాదమిక పాఠశాల స్థాయి విద్యార్థుల నైపుణ్యం పెంపుదల కొరకు నిపుణులైన ఉపాద్యాయులతో ఉద్దీపకం (గణితం మరియు ఆంగ్లము సబ్జెక్టులలో) వర్క్ బుక్స్ తయారు చేసి విద్యార్థులకు సులభ రీతిలో అర్థం అయ్యేలా చెప్పడం కొరకు ఉపాద్యాయులకు శిక్షణ ఇచ్చి ప్రతి ప్రాదమిక పాఠశాల స్థాయి విద్యార్థికి ఉద్దీపకం -2 వర్క్ బుక్స్ అందించడం జరిగినది.

### పదవ తరగతి విద్యార్థులఫలితములు:

2025-2026 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాదించడం కొరకు ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారులను కేటాయించి నిరంతరం పర్యవేక్షించడం జరిగింది. 10వ తరగతి పరీక్షలు అయ్యే వరకు 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ, గ్రాప్, మ్యాప్ పాయింటింగ్ మరియు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, మెటల్ స్కిలు, ఎక్సామ్ ప్యాడ్, జామెట్రి బాక్స్ అందించనైనది. 2024-25 సంవత్సరంలో (2173) పదవ తరగతి విద్యార్థులకు (2139) మంది పదవ తరగతి విద్యార్థులు (98.43 శాతం) ఉత్తీర్ణత సాదించడం జరిగినది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు (25) గిరిజన విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాదించడం జరిగింది.

ం విద్యార్థుల ఆరోగ్యం మరియు ఆరోగ్య పర్యవేక్షణ, గౌరవ గిరిజన సంక్షేమ కమీషనర్, టీజీ , హైదరాబాద్ ఆదేశాల మేరకు (85) ఏఎన్ఎంలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి ఔటోసోర్సింగ్ ప్రాతిపదికన నియమించడం జరిగినది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన విద్యా సంస్థల విద్యార్థుల సంరక్షణ మరియు ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం మరియు అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు మందులను అందించడం జరుగుచున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాలలో క్రమం తప్పకుండ ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుచున్నది. విద్యార్థులను పరీక్షించి కావలసినటువంటి మందులు అందించడం జరుగుచున్నది. సికిల్ సెల్ అనీమియా అవగాహన కార్యక్రమాలు 19-06-2024 నుండి 03-07-2024 వరకు నిర్వహించబడ్డాయి మరియు జిల్లాలోని గిరిజన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరు ఆరోగ్య శాఖ వారి సహకారంతో సమీపంలోని పీహెచ్ సి లలో పరీక్షించబడ్డారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అడ్మిషన్లు కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశానుసారం ప్రతి సంవత్సరం ఖాళీ గా వున్న 3,5,8 వ తరగతి లలో అడ్మిషన్ ల కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుచున్నది. దరఖాస్తు చేసిన వారి అర్హతను బట్టి లక్కీ డిప్ ద్వారా 2025-26 సంవత్సరంనకు గాను 134 మంది గిరిజన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది.గిరిజన విద్యా కళాశాల, భద్రాచలం (బి.ఇడి.) ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల కొరకు 1999-2000 సంవత్సరంలో గిరిజన విద్యా కళాశాలను ఏర్పాటు చేయడం జరిగినది. 100 మంది గిరిజన విద్యార్థులకు ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా మెరిట్ (డిగ్రీ మార్కుల) ఆధారంగా నేరుగా ప్రవేశం కల్పించుట జరిగినది. 2022-2024 విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాదించినారు.

### గిరిజన విద్యా కళాశాల,

భద్రాచలం (డి.ఇడి.) గిరిజన విద్యార్థుల కొరకు 2012 వ సంవత్సరంలో డి.ఇడి.. కళాశాలను ఏర్పాటు చేయడం జరిగినది. 50 మంది విద్యార్థులకు ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా నేరుగా ఇంటర్ మిడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశం కల్పించుట జరగుచున్నది. 2022-2024 విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినారు.గిరిజన సంక్షేమ వికాసం పాఠశాల: గిరిజన సంక్షేమ వికాసం పాఠశాల భద్రాచలం నందు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు మొత్తం 57 మంది అంగవైకల్యం గల విద్యార్థులతో సరిపడు సిబ్బందితో అన్ని సదుపాయాలతో నిర్వహించుట జరుగుతుంది. కులాంతర వివాహ ప్రోత్సాహం: తెలంగాణ ప్రభుత్వం కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహకంగా రూ.50,000/- ఆర్థిక సహాయం అందచేయుట జరుగుచున్నది.

### కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్యపై అవగాహన పెంచుకునేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం ప్రారంభించడం జరిగినది. ఐటీడీఏ నిధుల నుండి ప్రతి సంస్థకు 06 ఫ్లెక్సీలను స్పాన్సర్ చేయడం జరిగింది.అదేవిధంగా ఐటిడిఏ ద్వారాఅత్యవసర మరమత్తు పనులకు రూ.6.22,030/- (ఒక్కో సంస్థకు రూ. 40,000) చొప్పున మంజూరు చేయడం జరిగింది.గిరిజన గురుకుల కళాశాల (బాలికలు), వైరాకు చెందిన విద్యార్థిని రమ్య ఎస్ఎస్సి లో గురుకుల రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు.గిరిజన గురుకుల కళాశాల (బాలికలు) భద్రాచలంకు చెందిన విద్యార్థిని తోలెం శ్రీ తేజ 2వ హెచ్ ఇ సి , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరులో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియరీ నేషనల్ అథ్లెటిక్ మీట్ లో హఫ్తార్ లో (బాలికల)లో బంగారు పతకాన్ని గెలుచుకుంది.గిరిజన గురుకుల కళాశాల (బాలికలు), భద్రాచలంలో 05 గురు విద్యార్థులు యం బి బి యస్ లో సిట్లు పొందారు. (వి.వరకుమారి, కె.చైతన్య, పి గీతాంజలి, ఈ అమృత రాణి,



కె . సాత్విక).ఇటీవల హన్మకొండలో జరిగిన 11 తెలంగాణల అథ్లెటిక్ అసోసియేషన్ ఛాంపియన్ షిప్ పురుషులు మరియు మహిళల విభాగంలో అండర్ 14, 16,18,20 క్రీడా పోటిలో మన గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల(బాలికలు), కొత్తగూడెం చెందిన 05 విద్యార్థినిలు వివిధ విభాగలలో బంగారు పతకాలు-2బీ వెండి-2, కాంస్యం- 1 పతకాలు గెలుచుకున్నారు.అదేవిధంగా ఇటీవల జనగాంలో జరిగిన 4వ తెలంగాణ జావలిన్ అసోసియేషన్ క్రీడా పోటీలో మన గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల(బాలికలు), కొత్తగూడెం చెందిన 02 విద్యార్థినిలు వెండి-1 కాంశం-1 పతకాలు గెలుచుకున్నారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా 24ఐ7 హల్త్ కమాండ్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగినది.

### ఇందిరా సౌర గిరి జల వికాసం స్కీం :

ఇందిరా సౌర గిరి జల వికాసం పథకములో భాగంగా తెలంగాణా ప్రభుత్వం గిరిజనుల పోడు భూములలో 100% సబ్సిడి తో వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కొరకు ఇందిరా గిరి జల సౌర వికాసం స్కీం ప్రవేశపెట్టడం జరిగినది. దానిలో భాగంగా తెలంగాణా రాష్ట్రంలో (2,10,000) గిరిజన రైతులకు, 6 లక్షల ఎకరాలకు, 12,600 కోట్లతో, బోరు, సోలార్ మోటారు (సోలార్ ప్యానల్స్) తో సహా 100% శాతం సబ్సిడీ తో జిల్లా అధికారులను నియోజకవర్గ స్థాయి అధికారులను, ఐటీడీఏ అధికారులను మరియు మండల స్థాయి అధికారులను నియమించడం జరుగుచున్నది. ఒక్కొక్క యూనిట్ కు గరిష్టంగా రూ.6.00 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగముగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంవత్సరం వారిగా కేటాయించిన యూనిట్లను కేటాయించడం జరిగింది.2025 నుండి 2030 వరకు 62,345 రైతులను సంవత్సరాలు వారీగా గుర్తించడం జరిగింది.ఇప్పటివరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక వెయ్యి 1698 మంది గిరిజన రైతులు దరఖాస్తు చేసుకున్నారు.

### ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలకు ధర నియంత్రణ ఆదేశాలు,

భద్రాచలం పరిధిలోగల ఆదివాసి అభ్యున్నతే దేంగా అన్ని ప్రైవేటు రక్త పరీక్షా కేంద్రాలకు ధరలు నియంత్రించి అమలు చేయవలసిందిగా ఆదేశించడం జరిగినది దీనివల్ల ఎంతో మంది గిరిజనులకు లబ్ధి చేకూరింది. ఐటీడీఏ భద్రాచలం పరిధిలోగల ఆదివాసి అభినయతే దేయంగా ఆరు ఫ్రీ ఫ్యాబ్రికేటెడ్ కంటైనర్ హెల్త్ సెంటర్స్ ను ప్రారంభించామని ఇవి ప్రత్యేకంగా గిరిజన మారుమూల అటవీ ప్రాంతంలో స్థాపించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మర్కోడు గ్రామం గుండాల పరిధిలోగల ముత్తాపురం పర్ణశాల పరిధిలోగల కాశీనగరం వినాయకపురం పరిధిలో వినాయకపురం గ్రామం ఖమ్మం జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైన గంగారం పరిధిలో గల చంద్రయ్యపాలెం మరియు సింగరేణి పరిధిలో రేలకాయలపల్లి గ్రామాలలో పనిచేయుచున్నాయి.

### గిరిజన సహకార సంస్థ (జీసీసీ ) :

గిరిజన సహకార సంస్థ, భద్రాచలం నందు(5) సొసైటీలు కలవు.అవి:1)భద్రాచలం, 2) పాల్వంచ,3)ఇల్లందు,
4) దమ్మపేట మరియు 5) మణుగూరు.

డివిజన్ పరిది లో 113 డి.ఆర్. డిపోలు మరియు 36 సబ్ డిపోలు, పసుపు కారం శుద్ధి కర్మాగారం మరియు పెట్రోల్ బంకులు 7 ద్వారా గిరిజన కార్డు హొల్డర్ల కు, గిరిజన సంక్షేమ వసతి గృహాలకు నిత్యావసర వస్తువుల సరఫరా జరుగుచున్నది. ఈ విదంగా గిరిజనుల సర్వోతోముఖాభివృద్ధికి ఐటిడిఎ అహర్నిశలు కృషి చేస్తుంది అని తెలుపుతూ 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియ చేయుచున్నాను.

## శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 15 /అక్షరం న్యూస్ :

ఆదివాసి గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న అధికారులకు, వివిధ శాఖల ఉద్యోగులకు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులకు, సిబ్బందికి, గిరిజన గ్రామాలలో నివసిస్తున్న కుటుంబాలకు, శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీకృష్ణుడు పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకను అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకుంటారని, హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారం అని, శ్రీకృష్ణుడు జన్మ దినమును శ్రీకృష్ణ జన్మాష్టమి, గోకుల అష్టమి అని పిలుస్తారని, కృష్ణాష్టమి నాడు ప్రతి ఒక్కరు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని, శ్రావణ మాసంలో లభించే పళ్ళు ,అటుకులు, బెల్లం, కలిపిన వెన్న ,పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారని అన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తారని, అందుకే ఆయనను ప్రజలంతా తమ దైవంగా కొలుస్తారని, ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే వారిని చిన్న కృష్ణుడితో పోలుస్తారని ,బాగా అల్లరి చేసే పిల్లలను చిన్ని కృష్ణుడు, అల్లరి కృష్ణుడు అని కొలుస్తారని, ఈ పండుగ ముఖ్యంగా చిన్నపిల్లల దేనని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో చిన్నపిల్లలను శ్రీకృష్ణుడు గోపికల వస్త్రాధారణలతో తయారుచేసి ఊరంతా కలిసి సందడిగా ఉట్టి కొట్టి ఆనందంగా పండుగ జరుపుకుంటారని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు ఆయన అన్నారు.

## ఓదెల ప్రెస్ క్లబ్ ఆవరణంలో జాతీయ జెండా ఎగరవేసిన అధ్యక్షులు సుదర్శన్



ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 15

(అక్షరం న్యూస్) 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఓదెల మండల ప్రెస్ క్లబ్ ఆవరణంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ముదిరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం సుదర్శన్ ముదిరాజ్ మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిఒక్కలకు శుభాకాంక్షలు తెలుపుతూ 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆగస్టు 15 నాడు జెండా ఎగరవేయడానికి మరియు జనవరి నాడు జాతీయ జెండా ఆవిష్కరించడానికి కారణాలు ఏమిటంటే ఆగస్టు 15 , 1974 సంవత్సరంలో బ్రిటిష్ కబంధ హస్తాల నుండి దేశాన్ని రక్షించి బ్రిటిష్ జెండాను దించి మన జాతీయ జెండా ఎగరవేయడం జరిగిందని అన్నారు అందుకోసమే 15 ఆగస్టు జాతీయ జెండాను ఎగరవేయడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా ఎందరో మహానుభావుల త్యాగ పలమే ఈ స్వతంత్ర దినోత్సవం అని అన్నారు వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశం అభివృద్ధి కోసం కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరాముల కొమురయ్య పరిపాటి దేవేందర్ రెడ్డి ఇరుకుల వీరేశం చెరుకు శంకర్ ఎండి షబీర్ రాచర్ల తిరుపతి వంగ మహేష్. నల్లగొండ వెంకటేష్ బండారి వినోద్ తోకల మహేందర్. సల్పాల ప్రశాంత్ గోవిందుల రామస్వామి రావుల రాజు తోటపల్లి మహేష్ ఉప్పుల శ్రీనివాస్ కల్వల సంజీవ్. బండారి రాజకుమార్ పాల్గొన్నారు

## మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- **వివిధ ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఎగరవేసిన అధికారులు**



ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 15(అక్షరం న్యూస్)

79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా . ఓదెల మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన అధికారులు కోర్టు ఆవరణంలో జండా ఎగరవేసిన సీనియర్ సివిల్ జడ్జి మంజుల తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన తాసిల్దార్ దిరాజ్ కుమార్ ప్రాథమిక వైద్య కేంద్రంలో జాతీయ జెండాను ఎగరవేసిన డాక్టర్ సాయబేజి ఖాన్. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండాను ఎగరవేసిన ఎంపీడీవో.టి తిరుపతి ఐకేపీ కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగరవేసిన ఏపీఎం సంపత్ వ్యవసాయ కార్యాలయంలో ఏవో భాస్కర్ జాతీయ జెండాను ఎగరవేసిన ఇరిగేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన ఏఈ బీ వీ స్ రాజు పోలీస్ స్టేషన్ అయరణంలో జాతీయ జెండాను ఎగరవేసిన. ఎస్సై దికొండ రమేష్ మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ వై రమేష్ జాతీయ జెండా ఎగరవేశారూ అదేవిధంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగరవేసి ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు సందర్భంగా విద్యార్థులకు పెన్ను పెన్సిల్లు అందించారు కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు



## కానిస్టేబుల్ విట్టల్ కు ఉత్తమ సేవా అవార్డు



మద్నూర్ /ఆగస్టు 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మండలం మద్నూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విట్టల్ కు ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది. శు క్రవారం రోజున కామారెడ్డి జిల్లా స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల ద్వారా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. మద్నూర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనాల కేసు చేదనలో అయన చేసినటువంటి కృషి ఫలిత్యానికి స్వతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవా అవార్డు దక్కడం పట్ల స్థానిక ఎస్. ఐ. కొండా విజయ్, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న పి శ్రీనాథ్.



హుస్నాబాద్/సిద్దిపేట ఆగష్టు 15(అక్షరం న్యూస్)

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం జరిగిన వేడుకల్లో సిద్దిపేటలో బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కలెక్టర్ చేతుల మీదిగా షెడ్యూల్ తెగల గిరిజన శాఖలో హుస్నాబాద్ ప్రభుత్వ ఎస్టీ బాలుర ఆశ్రమ హై స్కూల్ నందు హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీనాథ్ ప్రతిభవంతమైన సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 15/అక్షరం న్యూస్ :

–కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామ పంచాయతీలో వాటర్ మెన్ గా పని చేస్తున్న చీపురిట బిక్షపతి 33 అను వ్యక్తి గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ మొన్నటి రాఖీ పండగ రోజున మధ్యానం సమయంలో త్రాగిన మైకంలో గడ్డి మందు తాగి ఆత్మ హత్య యత్నం చేసి మహబూబబాద్ లోని గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ నిన్నటి రాత్రి సమయంతో చనిపోగా తన అక్క బెజ్జం రేణుక ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది కేసముద్ర ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు







మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 15/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా 79వ స్వతంత్ర వేడుకలను నిర్వహించారు కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఎస్సై మురళీధర్ రాజ్, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వివేక్, జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి క్రాంతి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో దేవునూరి చారిటబుల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ పంపిణీ



కరీంనగర్/ఇల్లంతకుంట/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట విద్యార్థులకు 2024 - 25 విద్యా సంవత్సరమునకు గాను మెరిట్ స్కాలర్షిప్ ని దేవునూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. దేవునూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దేవునూరి శ్రీనివాసరావు ఆర్టీవో బోధన్ నిజాంబాద్ జిల్లా గత 11 సంవత్సరాల నుండి ఇల్లందకుంట పాఠశాలలోని విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ల అందజేయడం జరుగుతున్నది. చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నల్ల దేవేందర్ రెడ్డి శుక్రవారం రోజున (15.08.2025) స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మెరిట్ స్కాలర్షిప్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఎస్ ఎస్ సి లో ప్రథమ ర్యాంకు వచ్చినటువంటి విద్యార్థికి ? 3,000/- నగదు ప్రోత్సాహకము ద్వితీయ స్థానము వచ్చిన విద్యార్థికి 2000/- రూపాయల నగదు ప్రోత్సాహకము అలాగే ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థులకు ప్రథమ స్థానం వచ్చిన వారికి 1,000/, రూపాయలు, ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థికి 500/- రూపాయలతో పాటు మెమెంటోనీ అందజేశారు. మొత్తంగా 22వేల రూపాయల నగదు ప్రోత్సహగము 4వేల రూపాయల మెమెంటోలను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తోపాటు దేవేందర్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు.

అలాగే పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ సాధించిన 8వ తరగతి విద్యార్థి బండారి రాజేష్ కి ఒక వెయ్యి రూపాయలు నగదు పారితోషికాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, కే.శంకర్, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, డి. ఉమాదేవి, జై. రాధికా రాణి, ఎం. ఐలయ్య, డి. పరమేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 15/అక్షరం న్యూస్:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కార్యాలయం నందు 79 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్, లు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ పౌరులందరూ ఏకమై, దేశం నుండి తరిమికట్టారని ,ఎందరో ప్రాణాలు త్యాగం చేయడం వల్లనే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే మన భారతదేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు భానుచందర్, ఎండి ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి. దయ్యాల సుధాకర్, వల్పిరెడ్డి శ్రీనివాస్, తోడేటి. ఎల్ల స్వామి, కొలుగురి నరేష్, కొండ విజయకుమార్, అంబాల రాజు, అంబాల శ్రీరామ్, రచ్చ రవి కృష్ణ, నాగపురి రాజు, పెద్ది సంతోష్, అంబటి. శ్రీకాంత్, నవీన్, ప్రముఖ వ్యాపారవేత్త అయితే మోహన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ తో సత్కారం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-15(అక్షరం న్యూస్)



ముస్తాబాద్ మండలం , కొండాపూర్ గ్రామానికి చెందిన డా.చిగురు ఆదిమలన్ బాబా ముదిరాజ్ ( శాస్త్రవేత్త) స్థాపించిన సిల్వర్ మెడల్స్ అవార్డులను వారి అమ్మమ్మ - తాత గారు అయినలికీ: శే: చిగురు లచ్చమ్మ - కోటయ్య ముదిరాజ్ జ్ఞాపకార్థంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా, అదే విదంగా వారి నాన్న అయిన కీ: శే: చిగురు లక్ష్మణ్ ముదిరాజ్ ల జ్ఞాపకార్థంగా ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రెండవ బహుమతులుగా వెండి పథకాలతో కొండాపూర్, గూడెం, చీకోడ్ గ్రామాల్లో పదో తరగతి లో ప్రథమ స్థానం సాధించిన ఎం డి సానియా, బట్టు అభిత, పి. హర్షిత లకు ద్వితీయ స్థానం పొందిన ఎం. కీర్తన, బెదుర లతిక, బి. రేఖ లకు . వారి సోదరుడు అయిన చిగురు వెంకన్న ముదిరాజ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మెడల్స్ ను అందచేశారు.ఈ సంవత్సరం కొండాపూర్ గ్రామంలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన ఎమ్ డి. సానియా (మండల్ టాపర్), ద్వితీయ స్థానం సాధించిన ఎమ్. కీర్తన గార్లు, ప్రధానోపాధ్యుల గారి చేతుల మీదగా మెడల్స్ ను అందుకున్నారు.మెడల్స్ ను అందుకున్న విద్యార్థిలు పాఠశాల ఉపాధ్యాయుల కు, డా. చిగురు ఆదిమలన్ బాబా లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా పరిషతు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## పదవీకాలం పొడగింపు పై రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



- **సింగిల్ విండో అధ్యక్షులు పోనగంటి సంపత్**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-

ప్రాథమిక సహకార పరపతి సంఘం పాలకవర్గం ,చైర్మన్ పదవి కాలం ఈనెల 14తో ముగియగా మరో 6 నెలల పాటు రాష్ట్ర ప్రభుత్వము పొడగించడం ఎంతో సంతోషకరమని సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా కమిటీ ఎన్నిక జరిగి బాధ్యతలు చేపట్టి ఆరు సంవత్సరాలు అవుతుందన్నారు. నాటి నుండి నేటి వరకు సొసైటీ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉంటూ ,వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు . ఈ పొడిగింపు వలన రైతులకు మరో ఆరు నెలలు పాటు సేవ చేసే భాగ్యము కల్పించడం ఎంతో హర్షనీయమన్నారు. యూరియా కొంత కొరత ఉన్న మాట వాస్తవమేనని , ఒక రైతుకు ఒకటి రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, ఇచ్చేటువంటి యూరియా రైతుకు సరిపోనందున, రైతుల ఇబ్బందులను, సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వము కొంత ఎక్కువ యూరియాను జమ్మికుంట సొసైటీకి సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, సొసైటీ సీఈఓ వొజ్జె రవీందర్, సొసైటీ పాలకవర్గం పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డ్ లో 79వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వడ్డెర సంఘం నాయకుడు పల్లపు తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాని ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లపు సమ్మిరాజు, పల్లపు రవి,పల్లపు చిన్న వెంకటయ్య, ధ్యరంగుల నర్సయ్య, పల్లపు ప్రసాద్,పల్లపు సాంబశివ, పల్లప్ కుమార్, ఆలకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర వేడుకల్లో పాల్గొన్న సెట్ ఇనాని కుటుంబ సభ్యులు





మద్నూర్ /ఆగస్టు 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రంలో నిర్వహించిన స్వతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా సెట్ ఇనాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శుక్రవారం రోజున మద్నూర్ గ్రామ పంచాయతీ, గాంధీ చౌక్ లో ఇనాని కుటుంబ సభ్యులు జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. మద్నూర్ కెంద్రంలోని బాలుర గురుకుల విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వతంత్ర వేడుకల్లో ఇనాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గురుకుల, జూనియర్ కళశాలకు వచ్చిన ఇనాని కుటుంబ సభ్యులకు స్వాగతం పలికి వారికి శాలువాతో సన్మానం చేశారు. ఈ విద్యాలయలలో వార్షిక పరీక్షలలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి ఇనాని కుటుంబ సభ్యులు ప్రోత్సహించి వారికి పరితోషికం భాగంగా ఆర్థిక సహాకారం అందించారు. వీరిని చూసి మిగతా విద్యార్థులు పోటీతత్వ లక్షణాలు ఏర్పార్చుకొని అత్యధిక మార్కులు సాధించి తల్లిదండ్రుల పేరు ప్రకృత సాధించాలని కోరారు. మద్నూర్ గ్రామ అభివృద్ధి కొరకు విద్యా, వైద్యం కొరకు సుమారు 14 ఎకరాల భూమి విరాళంగా ఇచ్చి విద్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి కొరకు భూ దాత గా పేరు మండల ప్రజలలో చిరస్కాలం శాశ్వతంగా స్థానం సాధించడం జరిగింది. వ్యాపార రీత్త ఇనాని కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో స్థిరడటం జరిగింది. ప్రతి సంవత్సరం ఇనాని కుటుంబ సభ్యులు 15 ఆగస్టు (స్వతంత్ర దినోత్సవం ), 26 జనవరి (గణ తంత్ర దినోత్సవం ) మద్నూర్ కు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించడం జరిగింది. స్వతంత్ర వేడుకల్లో శ్రీ కుమార్ ఇనాని, కేశవ్ ఇనాని, అమ్రేష్ ఇనాని, ఇషా ఇనాని, శ్రీనితి ఇనాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం పునర్జన్మకు సంజీవని

**యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు - బుడిగె శ్రీకాంత్**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్ట్ 15/అక్షరం న్యూస్:-

జమ్మికుంట పట్టణంలోహుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వినాయక గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ వొడితల ప్రణవ్ బాబు హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ప్రజారంజక పథకాలను హుజురాబాద్ ప్రజలకు అందిస్తున్నటువంటి ప్రణవ్ బాబు జన్మదినం ఒక వేడుకగా మాత్రమే కాకుండా, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఒక మహత్తర రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యువజన కాంగ్రెస్ సైనికులుగా గర్వపడుతున్నామని అన్నారు.

ప్రాణాన్ని మించింది ఇంకొకటి లేదు. ప్రాణాన్ని రక్షించేది రక్తదానం అలాంటి ఈ పుణ్యకార్యంలో యువజన కాంగ్రెస్ సైనికులు అందరూ తమ విలువైన సమయం, శక్తి రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని రక్షించే గొప్ప సేవ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మనం రక్తదానం చేస్తున్నామంటే, రేపు అనాధలకో లేదా ఆకస్మాత్తుగా ప్రమాదానికి గురైన వారికో, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికో కొత్త జీవితాన్ని అందించడంలో ఈ రక్తదానం గొప్ప సంజీవని అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. ఇదే మానవత పథంలో యువత అంతా కూడా ఏకమై సమాజసేవలో పాలుపంచుకోవాలని కోరుకుంటూ వొడితల ప్రణవ్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం సేవ చేసేందుకు ఆ భగవంతుని కృప ఉండాలని, రాబోయే రోజుల్లో గొప్ప గొప్ప పదవులు అధిరోహించి, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మన్ననలను మరింత గొప్పగా పొందాలని కోరుకుంటున్నామని అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి రక్తదానం చేసిన రక్త దాతలు అందరికీ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపి, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే, మానవత్వ ధోరణితో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు రెడ్ క్రాస్ సొసైటీ వారికి వైద్య సిబ్బందికి, రక్తదాతలందరికీ బుడిగె శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గోపాల్ పల్లి జగదంబ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /ఆగస్ట్ -15(అక్షరం న్యూస్ )

గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతికగా తీజ్ వేడుకలను ముస్తాబాద్ మండలంలోని గోపాల్ పల్లి జగదంబ తండా లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజన యువతులు తొమ్మిది రోజులపాటు బుట్టల్లో గోధుమ గింజలు పెట్టి మొలకెత్తిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం తీజ్ వేడుకల ముగింపులో భాగంగా తండాలో డప్పు చప్పుళ్ళ మధ్య గిరిజనులు నృత్యాలతో సందడి చేశారు. పెళ్లి కాని యువతులు మొలకెత్తిన బుట్టలను నెత్తిన పెట్టుకొని ఊరేగించారు. అనంతరం సమీపంలో ఉన్న చెరువులో ములకల బుట్టలను నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా భూఖ్య భాస్కర్మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారికీ తీజ్ పండుగ ప్రాముఖ్యత తెలుసు కోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది అని అన్నారు తరతారా ల నుండి వస్తున్న గోర్ బంజారా సంస్కృతి సంప్రదాయాలను రక్షించడం కోసం చేస్తున్న కృషిని అభినందించారు ఈ కార్యక్రమం లో మహిళలు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి,, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-


కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో వీణావంక, జమ్మికుంట, మొత్తం 13,01508 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 15,91,500 రూపాయల విలువ గల 63 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, హ్నుజురాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దార్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -15(అక్షరం న్యూస్ )

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని పోలీస్ కార్యాలయ ఆవరణలోని మైదానం లోని ఏర్పటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముస్తాబాద్ తహసిల్దార్ సురేష్ ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రం అందుకున్నారు.ఆయన వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఆయనను అభినందించారు.స్థానిక జర్నలిస్ట్ లు శాలువా తో సత్కారించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని చెప్పారు.



# ఘనంగా జనహృదయ నేత ప్రణవ్ జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు.
- పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన ప్రణవ్.
- సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు.
- మండల,పట్టణ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు.
- నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు.



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-

ప్రజా సంక్షేమం కాంక్షించి రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలో,ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కేపబులిటి ఉన్న లీడర్ గా ఎదిగిన నాయకుల్లో ప్రణవ్ ఒకరు.శుక్రవారం ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అర్ధరాత్రి నుండే పుట్టిన రోజు వేడుకలు అభిమానులు,కార్యకర్తల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య కోసం కృషి చేసిన వారిని స్మరించుకోవాలని,వారి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు.దేశ స్వాతంత్ర్యం రోజు తన పుట్టిన రోజు కావడం సంతోషంగా ఉందని,కార్యకర్తలు అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు.

### రక్తదాన శిబిరాలు ఏర్పాటు.

జన్మదిన సందర్భంగా హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాల్లో మండల,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు.

### దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..





హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఆయన జన్మదిన సందర్భంగా తన స్వగ్రామం సింగపూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హుజూరాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానంలో,అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయంలో,జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఉచిత అన్నదాన కార్యక్రమాలు

ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.నియోజకవర్గవ్యాప్తంగా పలు కూడలిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

# రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని అణిచివేసేందుకు కృత్రిమ ఉద్యమాలు

- మార్వాడీ గో బ్యాక్ ఒక కృత్రిమ ఉద్యమం.
- మండల్ ఉద్యమ సమయంలో కమండల్ ఉద్యమం..2006లో రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం.
- ఇప్పుడు మళ్లీ మార్వాడి గో బ్యాక్ పేరుతో తప్పుదోవ పట్టిస్తున్నారు.
- బీసీ ఉద్యమకారులను అణిచివేస్తూ, దాడులకు కుట్రలు, బెదిరింపులు.
- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.

కరీంనగర్ /హుజురాబాద్/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-

దేశంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాటాలు జరుగుతున్న సమయంలో ఆ పోరాటాలను తప్పుదోవ పట్టించడానికి, ఉద్యమాలను అణిచివేయడానికి కత్రిమ ఉద్యమాలను తీసుకురావడం అగ్రవర్ణ పాలకులకు అలవాటై పోయిందని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో ఎప్పుడూ బీసీ ఉద్యమాలు హక్కుల సాధన పోరాటాలు రిజర్వేషన్ల పెంపు కోసం జరిగినప్పుడు వాటికి వ్యతిరేకంగా అనేక కృత్రిమ పోరాటాలను తయారు చేశారని 1990లో రిజర్వేషన్లు వ్యతిరేక ఉద్యమం 2006లో రిజర్వేషన్లు వ్యతిరేక ఉద్యమం బహాటంగా జరిగించారని, మండల్ హక్కుల సాధన కోసం మండల కమిషన్ సిఫారసులు అమలు సాధన కోసం ఉద్యమాలు జరుగుతున్న సమయంలో కమండల్ యాత్ర పేరుతో పోరాటాలను తప్పు దోవ పట్టించాలని మళ్లీ ఇప్పుడు రగులుతున్న బీసీ ఉద్యమాన్ని చల్లార్చడానికి తప్పుదోవ పట్టించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటక మాడుతున్నాయని మార్వాడి గో బ్యాక్ పేరుతో ప్రజలలో చర్చను తప్పుదోవ పట్టించడా నికి కుట్రలు చేస్తున్నాయని అన్నారు. కానీ బీసీల పోరాటం న్యాయబద్ధమైన పోరాటం అని ఇది ప్రజల లోపల నుంచి పుట్టిన ఉద్యమం కనుక జనాభా ప్రతిపాదికన హక్కులు సాధించేవరకు బీసీల యొక్క అభివృద్ధి సాధికారతఅధికారం సాధించేవరకు పోరాటాలు ఆపబోమని ఎలాంటి ఆటంకాలు ఎదురైనా ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ఉద్యమాలను సజీవంగా ముందుకు తీసుకుపోయి మహాత్ములు కలలు కన్నా రాజ్య సాధన కోసం సమాజ స్థాపన కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.బీసీల పోరాటం ఆకలి పోరాటమని, పేద ప్రజల కడుపు మంటల్లోంచి పుట్టిన పోరాటమని, అప్పుల బాధల తో ఆత్మహత్యలు చేసుకుంటు న్న నేతన్నల గోసల్లో నుంచి పుట్టిన పోరాటమని, తాడి చెట్లపై నుంచి పడిపోయి ప్రాణాలు కోల్పోయిన గౌడన్నల కుటుంబాల నుంచి మొదలైన పోరాటమని, చాపలుబట్టే వలలు వేసి చెరువులలో పడి చనిపోయిన ముదిరాజుల ఆర్త నాదాలలో నుంచి వచ్చిన పోరాటమని, ఆకలి కోసం ఆర్తనాదాలు పెట్టే గంగిరెద్దుల నుంచి వచ్చిన పోరాటమని, చాకిరేవు దెబ్బతో మొదలైన పోరాటమని, ప్రాణాలను పరంగా పెట్టి ఒక్కడు భూ కోసం ఆరాట పడే బీసీల బతుకులు మారని రోజులు ఈ దేశం వెనుకబడిన దేశం గానే ఉంటుందని ఈ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో హక్కులు సాధించి నప్పుడే వాటాలు అందించిన ప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని ప్రతి పౌరుడు అభివృద్ధి దేశాభివృద్ధి గనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించడానికి కాకుండా ఉద్యమం యొక్క డిమాండ్లను సాధన చేయడానికి అమలు చేయడానికి చిత్త శుద్ధితో పనిచేయాలని లేనిపక్షంలో తగిన బుద్ధి బీసీలుచెబుతారని గుర్తు చేశారు. ప్రాణాలకు తెగించి బీసీల హక్కుల కోసం పోరాడుతున్నామని తమను అనేక బెదిరింపులకుగురిచేస్తూ ఆర్థిక నష్టాలకు గురిచేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యమకారుల జోలికి వస్తే మా తడకెంతో చూపిస్తా మని హెచ్చరించారు.






## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ



రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ఆగస్ట్-15(అక్షరం న్యూస్)

2025-26 వ ఆర్థిక సంవత్సరానికి రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడానికి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ముస్తాబాద్ మండల వ్యవసాయధికారి ఒక ప్రకటన లో తెలిపారు ఈ రాయితిపట్టా పాస్ పుస్తకం కలిగిన ఎస్సీ, ఎస్టీ ,జనరల్ మహిళలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు. ఎస్సీ,ఎస్టీ రైతులకి 50 శాతం రాయితీ, జనరల్ రైతులకు 40 శాతం రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక లక్ష రూపాయల లోపు అంతకన్నా ఎక్కువ లబ్ది పొందు రైతులు కనీసం ఒక ఎకరం లోపు వరకు భూమి కలిగి ఉండాలని సూచించారు.బ్యాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, కల్టివేటర్, పవర్ టిల్లర్, స్ట్రాబెలర్.లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు దరఖాస్తు ఫారమ్ , పట్టాదారు పాసు పుస్తకం , ఆధార్ కార్డు, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకి ఆర్ సీ జీరాక్స్, రెండు పాస్ ఫోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ పాస్ బుక్ అవసరం ఉంటాయని వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 23 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.



## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి.**



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 15 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని గ్రామపంచాయతీ కార్యాలయం,సీపెల్లి వీర మద్విరాజాచారికి చెందిన గోశాలలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంట్ ను ప్రారంబించారు. చరవాణిలకే పరిమితమై సమయం వృధా చేసుకోకుండా క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందించుకోవాలని యువతకు సూచిస్తూ టోర్నమెంట్ నిర్వాహకులు రేవెల్లి రవి,భూతం శ్రీకాంత్, భూతం రాకేష్,కళ్లెం అజయ్, కిన్నెర శ్రీనివాస్ లను తహశీల్దార్ అభినందించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609